నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి 26, 2025 | www.navatelangana.com

రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లింలకు అవకాశం కల్పించాలి

- అల్ ఫైజ్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లింలకు స్థానం కల్పించాలని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం ముస్లిం జనాభా 12.56 శాతంగా ఉందని, దానికి అనుగుణంగా ముస్లింలకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మొత్తం ముస్లింల జనాభా 44,57,012 (12.56 శాతం) ఉన్నారని, బలహీన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల అభివృద్ధి కోసం కుల గణన సర్వే నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఎమ్మెల్సీ ఆమిర్ అలీ ఖాన్‌ను రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా నియమించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో ముస్లింలు ముఖ్యమైన పాత్ర పోషించినట్లు తెలిపారు.

గంజాయి, కల్తీకల్లు నిర్మూలనకు కృషి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లావ్యాప్తంగా గంజాయి, కల్తీకల్లు తీసుకోవడం ద్వారా ప్రజల్లో వచ్చే అనర్థాల గురించి చైతన్యం తీసుకొచ్చి నిర్మూలనకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు.. మంగళవారం. మంగళవారం ప్రచార కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరపున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చేస్తామని తెలిపారు. "యువత ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడి నట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడును. మత్తు మందుల వ్యసనాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలి" అని ఎస్పీ సూచించారు.కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ రమణా రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకుసేవలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-గండీడ్



బ్యాంకు సేవలను సద్విని యోగం చేసుకోవాలని వెన్నచెడ్ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ కాత్రావత్ శంకర్ అన్నారు. మంగళవారం బ్యాంక్ వారి సౌజన్యంతో అగ్రి కల్చర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి) నుండి పెద్ద వార్వాల్ గ్రామానికి చెందిన కాసిరెడ్డి లలిత 'చెన్నారెడ్డి కి హార్వెస్టర్ వరి కోత యంత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్ లలో అధిక అధికవడ్డీ తో రైతులు ఇబ్బంది పడుతున్నారని బ్యాంకు ద్వారా రుణాలు తీసుకుంటే వడ్డీ తక్కువగా ఉండి ప్రభుత్వ పథకాలు కూడా వర్తిస్తాయని అన్నారు.తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని,రైతు ఇబ్బందులు బాగా తెలిసు అందుకే రైతులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రైతులకు రుణాలు అడగగానే రుణాలిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు పరిధిలో ఇప్పటికే రెండు ట్రాక్టర్లు ఒక హార్వెస్టర్ 10 వరకు డైరీ లోన్స్ ఇచ్చినట్టు తెలిపారు. ఎస్బిఐ బ్యాంకులో ఎఫ్డి చేసిన వారికి అధిక వడ్డీ వస్తుందని అలాగే హర్ ఘర్ లక్పతి పథకాన్ని ఈ మధ్యనే అమలు చేయడం జరిగిందన్నారు.పర్సనల్ సెక్యూరిటీ కింద ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ కింద 2 లక్షలు ఇవ్వడం జరుగింది. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ,రూ,20 తో 2లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు.ఇలాంటి పథకాలు ఎన్నో ఎస్బిఐ లో అందుబాటులో ఉన్నాయని రైతుల దీన్ని సద్విని చేసుకోవాలా అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నరేందర్,రాజేష్ ఆముల్ వెంకటయ్య బాలరాజ్ , వెంకట్ రెడ్డి,కాశీనాథ్ రెడ్డి,మాణిక్యం,రాములు పాల్గొన్నారు.

అడ్డాకుల గ్రామాల సమస్యలను పరిష్కారించాలి : కేవీపీఎస్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అడ్డాకులలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల మాణిక్యం రాజు, ఎం కుర్మయ్య అన్నారు. మంగళవారం కేవీపీఎస్, ఎస్ ఎఫ్ఐ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అడ్డాకుల మండలంలోని గ్రామాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ ధర్నాలో కేవీపీఎస్ మండల మండల కార్యదర్శి బాలరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామ పంచాయతీలో బోయ ఆంజనేయులు (45) అనారోగ్యంతో మరణించారు. మృతికి బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. ఆంజనేయులు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, శ్రీను, బైరామోని ఆంజనేయులు, ఉప్పరి కృష్ణయ్య, కావాలి యాదగిరి, నర్సింహులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

కొత్త టెండర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలోని డీఎం ఈ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులు,మెడికల్ కళాశాలు, వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ఆసుపత్రులు ఏరియా సామాజిక ఆరోగ్య కేంద్రాల శానిటరీ భద్రత రోగి సంరక్షణ నిర్వహణకు సంబంధించిన ఐఎచ్ఎఫ్ఎంఎస్ కొత్త టెండర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ కోరారు. సోమవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ విభాగాల కార్మికుల సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల కార్మికులు సాయి ప్రకాష్, శ్రీనివాస్,తిరుపతయ్య,పి.శ్రీను,రాంబాబు,నరసింహ, రవికుమార్, లక్ష్మి, హనర్సమ్మ,ఉషారాణి,అంజమ్మ లక్ష్మీ, మన్నెమ్మ, సావిత్రమ్మ మంజుల, యాదమ్మ కృష్ణమ్మ, సుజాత, దేవమ్మ, మాధవి, సత్యమ్మ, భాగ్యలక్ష్మి వెంకటమ్మ అనసూయ, బాలమణి, భూదేవి, సువర్ణ, బుజ్జి, సుజాత, లక్ష్మి పాల్గొన్నారు.

సెరికల్చర్ విధానాన్ని ఎంపీడీవో పరిశీలన

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేట మండల పరిధి లోని పురుసంపల్లి గ్రామంలో గోపాల్ అనే రైతు ఏర్పాటు చేసిన సెరికల్చర్ విధానాన్ని ఎంపీడీవో జయ రాంనాయక్ ఎంపీఓ భద్ర నాయక్ ఏపీఓ జ్యోతి కలిసి పరిశీలించారు. సెరికల్చర్‌లో భాగంగా పట్టు పురుగుల పెంపకం పట్టు పురుగుల కోసం పెంచే మల్బరీ తోటను పరిశీలించారు. ఏ విధంగా వృద్ధి చెందుతాయో రైతు. ద్వారా తెలుసుకొని పలు రకాల సూచనలు చేశారు. రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను వినియోగించుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెలకువలు పాటించాలన్నారు.కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి హనుమాన్ సింగ్.ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు విశ్వకర్మ లోన్ లో పంపిణీ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్దిదారులకు ట్రైనింగ్ ఇచ్చి నవపేట్ స్టేట్ బ్యాంకు ద్వారా లక్ష రూపాయల లోను పొందినటువంటి తాపీ మేస్త్రీలు లోకిరేవు ఒంగూరు బాలయ్య ,బత్తుల కృష్ణయ్య, కామారం గౌరారం రామకృష్ణ లకు నవపేట్ పోస్ట్ ఆఫీస్ దగ్గర పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి పోస్ట్మాన్ వెంకట్ రెడ్డి విశ్వకర్మ యోజన మండల బిజెపి కన్వీనర్ లోకిరేవు శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఎలక్ట్రానిక్ మిషన్‌తో శ్రమ తప్పింది : రైతు

నవతెలంగాణ- బాలానగర్



రాను రాను కంప్యూటర్ యుగంలో రైతులకు శ్రమ తగ్గుతుంది. యంత్రాల ద్వారా సేద్యం చేస్తున్న రైతులకు కాడెద్దుల శ్రమ తప్పింది. నేడు పాలుపిండడానికి విద్యుత్ మిషన్లు కావడంతో రైతులకు శ్రమ సమయం తప్పుతుందని రైతన్నలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల మండల పరిధిలోని ఊడిత్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మలేష్ యాదవ్ కుమారుడు వెంకటేష్. నేరుగా ఉదయం సాయంత్రం కరెంటు ఉన్న సమయంలో పాలు పిండడానికి యంత్రాలు వాడుతున్నట్టు తెలిపారు.అదేవిధంగా పత్తి కట్టే,మొక్కజొన్న దాన మురుకుల దాన పశువులకు అందజేయడంతో పాలు అధికంగా వస్తున్నాయని రైతు తెలిపారు. ప్రస్తుతం ఈ పాలు షాద్‌నగర్ విజయ డెయిరీ కి అందిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ మిషన్ ద్వారా తమకు శ్రమ తప్పిందని అన్నారు.పాల ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.


సొరంగం ఘటన తీరని వ్యధ

- కానరాని ఆరు మంది కార్మికుల ఆచూకి
- మంగళవారం వెలికి తీసిన రెండో మృతదేహం
- కానరాని మంత్రుల హడావుడి
- సహాయక చర్యలలో వేగం పెంచాలని సీఎం ఆదేశం



శ్రీశైలం సమీపంలోని దోమలపెంట దగ్గర నిర్మాణ దశలో ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ఘటన తీరని వ్యధగా మారింది. నెల రోజులు దాటినా...ఆరు మంది కార్మికుల ఆచూకి లేదు. సైడ్ ఇంజనీయర్ గురుప్రీత్ మృత దేహాన్ని ఈనెల 9న వెలికితీశారు.మరో కార్మికుడి డెడ్‌బాడీని రెస్క్యూ టీం సిబ్బంది మంగళవారం వెలికి తీశారు. ప్రమాద కరంగా మారిన చివరి 50 మీటర్ల ప్రదేశంలో సహాయక చర్యలు ముందుకు సాగడం లేదు.మార్చి 22న జరిగిన ప్రమాద ఘటన తర్వాత రెస్క్యూ టీంఎం తమ ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేస్తున్నా... సొరంగంలో వాతావరణం అనుకూలించడం లేదు. మంత్రులు, అధికారులు సమీక్షలు చేసి అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగిస్తున్నప్పటికీ సొరంగం చివరి 50 మీటర్ల పరిధిలో అత్యంత బయానక పరిస్థితులు నెలకొన్నాయి.టీబీఎం మిషన్ ముందు ఇరుక్కున్న కార్మికులను వెలికి తీయడానికి ఉబికి వస్తున్న ఊట,మట్టితో పాటు మిషన్ నుంచి విడిపోయిన ఇనుప పరికరాలు ఆటంకంగా మారాయి. సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సమీక్షలో సహాయక చర్యలు తీసుకోవాలని సూచించిన తర్వాత ఒక డెడ్‌బాడీ దొరకడం విశేషం.మిగితా ఆరు డెడ్‌బాడీల కోసం ఎన్ని రోజుల్లో ఆపరేషన్ పూర్తవుతోందో తెలియని పరిస్థితి.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి





సొరంగంలో సాహసంతో సహాయక చర్యలు చేపట్టారు. 14 కిలోమీటర్ల సొరంగంలో చివరి 50 మీటర్లు టీబీఎం మిషన్ మీద మట్టి పడటంతో మిషన్ 40మీటర్లు వెనక్కి తీసుకున్నారు. జరుగుతున్న సహాయక చర్యలో జీపీఆర్ స్కాన్‌ను ఉపయోగించి కార్మికుల ఆచూకి తెలుసు కొనే ప్రయత్నం చేశారు.ఆతర్వాత కేరళ నుంచి క్యాడావర్ డాగ్స్ చేత కార్మికుల ఆనవాళ్లు కనుకునే ప్రయత్నం చేశారు.డాగ్స్ గుర్తించి డీ-1,డీ-2 దగ్గర తవ్వకాలు చేయగా ఒక ఇంజనీయర్ గురుప్రీత్ సింగ్ మృత దేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఆతర్వాత రెండో మృత దేహాన్ని మంగళ వారం కనుకున్నారు. మిగితా6 మంది కార్మికుల ఆచూకి తెలియాల్సింది. సోమ వారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన మంత్రులు, అధికారుల సమీక్ష సమావేశంలో సహాయక చర్యలు కొనసాగించాలని ఇంకా వేగవంతంగా పనులు నిర్వహించాలని ఆదేశాలు జారిచేశారు.

ఎస్ఎల్‌బీసీ ఘటన ..మృతుడు ఇతడే



నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గత 22న ఎనిమిది మంది చిక్కుకోగ అందులో మంగళవారం లభ్యమైన మృతదేహం యూపీలోని సఫీపురఉన్నా జిల్లా బంగర్‌మావు గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ (51)గా తెలిసింది. ఈయన కొన్నేళ్లగా జయప్రకాష్ అసోసియేట్స్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మనోజ్ కుమార్ మృతదేహంగా గుర్తించినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.మృతు దేహన్ని పోస్టుమార్గం అనంతరం కుటుంబ సభ్యులను అందజేశారు. ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా వారి కుటుంబసభ్యులకు అందించనున్నట్లు తెలిపారు.కుటుంబ వివరాలు, మృతుని భార్య స్వర్ణలత,కుమారుడు ఆదర్శ్,కుమార్తె శైలజ ఉన్నారు.

కార్మికుల ఆచూకి కనుగొనాలి

సొరంగం పనులల్లో ఎన్ని అవంతారాలు వచ్చిన సహాయక చర్యలు మానరాదు. ముఖ్యంగా అత్యంత ఆధునిక సౌకర్యాలున్న ఈ సమయంలో రెస్క్యూ ఆపరేషన్ ఇంత ఆలస్యం కావడం దురదృష్టకరం.ఇప్పటికైనా కార్మికుల ఆచూకి కోసం ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టాలి. కార్మికులకు బరోసా కల్పించాలి.

వర్థం పర్వతాలు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

నిర్వాసితుల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించండి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించిన ఆర్అర్ కాలనీలలో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు వేగవంతం చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అర్అండ్అర్ పనులు సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదండపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్,తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు, కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను ఏర్పాటు పనులు నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంజినీరింగ్ అధికారులు పనుల నిర్వహణలో అలసత్వం వహించ రాదని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,స్పెషల్ కలెక్టర్ (ఎల్.ఎ.) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

అప్పారి ఆశయాలను కొనసాగిద్దాం

- యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్ కిష్టయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

యూటీఎఫ్ ప్రథమ ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిద్దామని యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్ కిష్టయ్య అన్నారు. మంగళవారం యూటీఎఫ్ ఉద్యమ పితామహుడు అప్పారి వెంకటస్వామి వర్ధంతిని అ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ హక్కులు- బాధ్యతలు ఉద్యమానికి రెండు నేత్రాలుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లిన ఉద్యమ పితామహుడు అప్పారి వెంకటస్వామి. ఆయన జీవితం నేటి నాయకులకు, కార్యకర్తలకు ప్రతీఒక్కరికి ఆదర్శనీయమన్నారు. సంఘం కోసం వారు చేసిన కృషి ఎనలేనిదని, వారు సంఘం కోసం తన 18 సంవత్సరాల సర్వీసును త్యాగం చేసి వాలంటరీ రిటర్మెంట్ తీసుకొని సంఘం కోసం పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారన్నారు.ప్రభుత్వ విద్య బలోపేతం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. వారి నిబద్ధత, ఆర్థిక క్రమశిక్షణ,నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ వెంకటస్వామి ఆశయ సాధన కోసం ఎల్లవేళలా కృషి చేయడమే ఉద్యమ నేతకు మనం అందించే నివాళి అని తెలియ జేశారు.ఆయన నాయకత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొన్న ఎన్నో సమస్యల పైన పోరాడి విజయాలను సాధించిన విషయం గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వాలు మారినా టీఎస్ యూటీఎఫ్ నేటికీ కూడా ఉపాధ్యాయుల పక్షపాతిగా ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల్లో ఒక పోరాట అగ్రగామి సంఘంగా ఉపాధ్యాయ మన్ననలు పొందుతుందన్నారు. ఇప్పటివరకు సాధించుకున్న ప్రతి ఒక్కటి కూడా పోరాడి సాధించుకున్నవేనని, నేటి తరం పోరాటాలకు దూరమవుతున్న క్రమంలో పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో పరిరక్షణ కోసం అప్పారి గారి స్ఫూర్తితో పని చేయాలని, ప్రతి ఒక్కరూ అప్పారి గారి ఆశయ సాధనలో ముందుండాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్. నర్సింలు, కోశాధి. కారి వీ .భాస్కర్, జిల్లా కార్యదర్శులు మన్యం, కిష్టు నాయక్, అజయ్, హేమంత్, వేణుగోపాల్, కాదరయ్య,జయంతి, శివరాజు పాల్గొన్నారు.

ఆశాలపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలి

- ఆశా వర్కర్లపై దాడి అమానుషం
- సీఐటీయూ డిమాండ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లపై ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ24న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లాలని నిర్ణయించుకున్న ఆశలను భయభ్రాంతులకు గురి చేస్తూ, కేసులు పెడతామని జైళ్లకు పంపుతామని హౌస్ అరెస్టులు చేయడం, ఎక్కడికక్కడ వివిధ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం ,బస్సుల్లో రైల్లో వాహనాలపై వెళ్తున్న ఆశ వర్కర్లను కిందికి దింపి అరెస్టులకు పాల్పడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన 18000 ఇవ్వాలని అడగడమే పాపమా అని ఆయన ధ్వజమెత్తారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ మాట్లాడుతూ ఆశా కార్మికులను మహిళలని కూడా చూడకుండా దారుణంగా లాటి చార్జీలు చేయడం, డీసీఎంలో వేసి కుక్కడం, మగ పోలీసులతో అరెస్టులు చేయించడానికి తీవ్రంగా ఖండించారు ఆశల జీతాలు పెంచకపోతే నిర్బంధము ఆపకపోతే ఇంకా ఉధృత పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు పద్మ ,యాదమ్మ సౌజన్య తదితరులు మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు సృష్టించిన కేసులకు జైళ్లకు భయపడమని, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు కోసం మరింత ఉధృత పోరాటాలు చేపడతామని జీతాలు పెంచే వరకు పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ అరెస్టులు కేసులుతో ఉద్యమాన్ని ఆపలేరని, ఆశలు పోరాడుతారని రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులను కచ్చితంగా అమలు చేస్తామన్నారు ఇందులో సంధ్య, భువనేశ్వరి, చంద్రలేఖ, గౌతమి పాల్గొన్నారు .

మహబూబ్ నగర్ డెస్క్ : రాజాపూర్ లో ఆశా కార్యకర్తల నిరసన సోమవారం కమిషనరేట్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన ఆశా వర్కర్లపై పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషమన్నారు. ఇందుకు నిరసనగా మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ పిలుపుమేరకు ఆశా కార్యకర్తలు నిరసన చేశారు.



మధ్యాహ్న భోజనం పై కలెక్టర్ ఆగ్రహం

నవ తెలంగాణ -మహమ్మదాబాద్



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.మంగళవారం మహమ్మదాబాద్ మండలంలో కలెక్టర్ పర్యటించారు. నంచర్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మెను ప్రకారం మధ్యాహ్న భోజనం పాటించకపోవడంతో నిర్వాహకులపై, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనంలో మెను ప్రకారం ఆకుకూరలు, కాయగూరలు,గుడ్డు అందించాలని సూచించారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్,ఏఐ ఆధారిత కంప్యూటర్ సిస్టం లు ల్యాబ్ ను పరిశీలించారు. ఆధారిత కంప్యూటర్ సిస్టం ద్వారా బోధన చేసి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు పాఠశాలలో బోధన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యం మేరకు చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం రెవెన్యూ,మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో తాగునీరు సరఫరా, సాగునీరు పంటల సాగు పై సమక్షించారు. సంగాయపల్లి,ధర్మాపూర్ గ్రామాలలో తాగునీరు సమస్య ఉన్నట్లు తెలిపారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. వరిపంట సాగు పై సమీక్షించారు.పంట భూగర్భ జలాలు ఇంకి సుమారు 104 ఎకరాల్లో ఏండినట్లు అధికారులు తెలిపారు. పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి అయినా విద్యార్థులకు రెండవ సంవత్సరం కావాల్సిన వసతి గురించి కలెక్టర్ కు వివరించారు. రెండవ సంవత్సరం తహసీల్దార్ కార్యాలయం తాత్కాలికంగా నిర్వహించి.తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తరలించేందుకు అధికారులతో చర్చించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ తిరుపతయ్య,ఎంపీడీవో నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

ఇచ్చిన హామీల అమలు చెయ్యాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కరించి ఆరు గ్యారంటీ లు అమలు చేయాలనీ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభలు కడియాల మోహన్ అన్నారు. మంగళవారం మాచన్‌పల్లి జీపీ కార్యదర్శికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్ర మిచ్చారు. ఈ సందర్భంగా కడి యాల మోహన్ మాట్లాడుతూ ఇటీవల ఇండ్లు లేని కుటుంబాలను కలిసి సమస్యలు అడిగి సీపీఐ(ఎం) తెలుసుకున్నామన్నారు. గ్రామంలో అరు గ్యారంటీ అమలు చేయాలనిన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, వ్యవ సాయ కూలీలకు 12,500 ఆత్మీయ భరోసా సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. పరిష్కారం కానీయెడల ఏప్రిల్ మొదటి వారంలో మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు వి హనుమంతు, లింగంగౌడ్, భగవంతు, దున్న ఖాదర్,శివలీల, బైండ్ల వెంకటయ్య పాల్గొన్నారు

కేజీబీవీ పాఠశాలలో మోటివేషన్ క్లాసులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

కేజీబీవీ రాజపూర్ పాఠశాలలోజనచైతన్య విజ్ఞాన మోటివేషన్ క్లాసు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి మండల విద్యాధి కారి శ్రీ ఏ సుధాకర్,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలరాజాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బైసైన్స్ టీచర్ శ్రీ శ్యాంసుందర్,రాజపూర్ పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీశివానంద,అడ్వకేట్ అశోక్ గౌడ్ విద్యార్థినిలకు పలు రకాల మోటివేషన్ క్లాసులు తెలిపారు. ఆత్మ దృఢ సంకల్పంతో పిల్లలు ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ రాజాపూర్ పాఠశాల సీఆర్టీలు కృష్ణవేణి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అయోమయంలో పంచాయతీ కార్మికులు

- పండగలు వచ్చిన పంచాయతీ కార్మికులకు జీతాలు లేవు.
- పనులు మాత్రం తీసుకుంటున్నారు.. పైసలు రాలేదంటున్నారు.
- పంచాయతీ కార్యదర్శులు.



నవతెలంగాణ- బాలానగర్

రాష్ట్రంలో ఉగాది. రంజాన్ పండగలు దగ్గర పడుతున్నప్పటికీ నేటికీ జీతాలు రాకపోవడంతో పంచాయతీ కార్మికులతో సహా ఇతర కార్మికులు జీతాలు రాక అయోమయంలో పడ్డట్లు కార్మికులు తెలిపారు. మూడు నెలల నుండి జీతాలు రాకపోవడంతో ఏమి తినాలి ఎట్లా పనులు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్మికులకు జీతాలు రాకపోవడంతో అప్పులు చేసి పప్పులు తెచ్చుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పనులు మాత్రం ప్రతిరోజు గ్రామాన్ని శుభ్రం చేయడం చెత్తాచెదారం తీసివేయటం యధావిధిగా కొనసాగుతుందని జీతాలు అడిగితే రాలేదని చెప్తున్నట్లు కార్మికులు తెలిపారు. పండగ పూట ఏమి తినాలి ఏమి చేయాలి అని నిరుత్సాహంతో ఉన్న కార్మికులు ప్రభుత్వం అందరికీ ఒకేసారి జీతాలు పంపిణీ చేస్తే బాగుంటుందని పై అధికారులకు ఒక విధంగా కిందిరి సాయి ఉద్యోగులకు మరో విధముగా చూస్తున్నట్లు తెలిపారు. వాననక. ఎండనక రోడ్డుపైన చెత్తాచెదారం తీసివేయటం తాగునీరుకి ఇబ్బంది కలగకుండా చూడటం ఎన్నో పనులు చేయించుకుంటున్నారు. కానీ జీతాలు మాత్రం టైంకి ఇవ్వలేదని కార్మికులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు జీతాలు విడుదల చేయాలని కోరారు.

వీర సముద్రం చెరువు పరిశీలన



నవతెలంగాణ- పెబ్బేరు

గత ఏడాది వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు శ్రీరంగాపురం మండలం తాటిపాముల వీరసముద్రం చెరువు కట్ట దెబ్బతిన్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు రాజగౌడ్, వెంకటయ్య తదితరులు ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి, జూరాల ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ రాముడు మంగళవారం తాటిపాముల వీరసముద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు రంధ్రంపడ్డ ప్రాంతాన్ని పరిశీలించి త్వరలో తూము దగ్గర మరమ్మతులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీసెల్ ప్రెసిడెంట్ పి.రాజగౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు తదితరులు అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు హనుమంత్ రెడ్డి, చెంద్రయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, బాలస్వామి, తెలుగు ఆంజనేయులు, తోట ఆదినారాయణ, ఫోటో రాములు, రవీందర్ రెడ్డి, కటిక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు, కిట్లు అందజేయండి



నవతెలంగాణ-వనపర్తి

ఉగాది పండగకు మున్సిపల్ కార్మికులందరికీ కార్మిక కిట్లు, వేతనాలను అందజేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఉగాది పండుగ కు వేతనాలు చెల్లించాలని, బట్టలు, సబ్బులు, నూనెలు, చెప్పులు, తదితర పనిముట్లు అన్ని ఇవ్వాలని కోరారు. స్పందించిన కమిషనర్ .వెంటనే వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కురుమయ్య, పట్టణ శానిటరీ వర్కర్స్ అధ్యక్షులు మౌలాలి, కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



గాంధీనగర్‌లో సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 18వ వార్డు పరిధిలోని గాంధీనగర్లో మంగళవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల సమస్య తీవ్రంగా ఉందన్నారు. శిథిలావస్థలో ఉన్న ఎస్సీ మహిళా కమ్యూనిటీ హాలును నూతనంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. కాలనీకి చెందిన జి.మన్యంకు 100 శాతం వినికిడి లోపం ఉన్నట్లు సదరన్ సర్టిఫికెట్ ఉన్నా వికలాంగ పింఛను ఇవ్వడం లేదని వెంటనే పింఛన్ ఇవ్వాలన్నారు. కాలనీలో సీసీ రోడ్డు లేవని వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకొని సీసీ రోడ్లు మంజూరు చేయాలన్నారు. టౌన్ చర్చ్ ట్యాంకుకు బోరు కనెక్షన్ ఇచ్చి నీళ్ల ఇవ్వాలన్నారు. కాలనీలో కొందరికి విద్యుత్ జీరో బిల్లు రావడం లేదన్నారు. రూ.500 లకు సిలిండర్ ఇవ్వడం లేదని, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గాంధీనగర్ శాఖ కార్యదర్శి, పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్, పట్టణ కమిటీ సభ్యులు జి.బాలస్వామి, నాయకులు సి. పుల్లయ్య, రత్నయ్య, డి .బాలరాజు, ఎం. మన్యం తదితరులు పాల్గొన్నారు.

అదనపు వసూళ్లను కట్టడి చేయాలి

గ్యాస్ ఏజెన్సీల ద్వారా వినియోగదారులకు అందజేస్తున్న ప్రతి సిలిండంపై డెలివరీ బాయ్స్ ఒక్కో సిలిండర్‌కు 50 నుంచి 60 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని వాటిని కట్టడి చేయాలంటూ మంగళవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై డీఎస్ఓ విశ్వనాథంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుంచి వసూళు చేయకుండా గ్యాస్ ఏజెన్సీ వారు వారికి సరైన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా డీఎస్ఓ స్పందించి ప్రజలకు, డెలివరీ బాయ్‌లకు న్యాయం చేయాలని లేని పక్షంలో వినియోగదారులను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేప ట్టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కమిటీ సభ్యులు గంధం గట్టయ్య, జి. బాలస్వామి, ఎల్. బీసన్న తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పోయిన వారికి పరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్



నవతెలంగాణ-వనపర్తి

ఇటీవల కురిసిన వడండ్ల వర్షానికి పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను సోమవారం ఆయన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పరమేశ్వర ఆచారి, జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవేందర్ నాయకులు బాలస్వామి బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వర్షంతో చేతికొచ్చిన వరి పంట పూర్తిగా వడ్లు రాలి నేలపాలయ్యాయన్నారు. పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేసవిలో బోర్ల కింద సాగు చేసిన వేరుశనగ, వరి పంటలు కూడా కొన్నిచోట్ల నీళ్లు లేక ఎండిపోయి చాలామంది రైతులు నష్టపోయారని వారికి కూడా నష్టపరిహారాన్ని అందించాలన్నారు. రుణమాఫీ కానీ అర్హత కలిగిన రైతులందరికి రుణమాఫీ చేయాలన్నారు. లేకుంటే బాధిత రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఉపాధి కూలీలకు పని కల్పించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాల కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపాద ఇదివరకు వివిధ గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై చర్చించారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కనిపించాలని, ప్రతి వ్యక్తికి కనీస వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామాల కార్యదర్శిలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. వేసవి లో గ్రామాలలోనే చెరువుల పూడికతీత కాలువలు తీయడం వంటి పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఎం, గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

29న దాశరథి జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

సాహితి కళావేదిక మరియు తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో ఈనెల 29న దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మీడియా జిల్లాకన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాలకు కార్యక్రమానికి సాహితీవేత్తలు, కవులు, కళాకారులు తెలంగాణవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, ఉంగ్లం తిరుమల్, మహేశ్వర్ రెడ్డి, నందిమల్ల అశోక్, పలుస శంకర్ గౌడ్, నారాయణరెడ్డి, బైరోజు చంద్రశేఖర్, గంధం నాగరాజు, చిట్యాల రాము, జోయంట్ హుస్సేన్, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

నిర్బంధాలతో

ఉద్యమాలను అణచలేరు



వనపర్తిలో ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- హైదరాబాద్ ఘటనను నిరసిస్తూ ఆశా వర్కర్ల ధర్నా

నవతెలంగా-వనపర్తి

నిర్బంధాలతో ఉద్యమాలను అణచలేరని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ.బుచ్చమ్మ జిల్లా కార్యదర్శి కే. సునీత రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సోమవారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం రక్తసిక్తం కావడా న్ని నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోను అమలు చేయాలంటూ కోటిలోని కమిషనర్ కార్యాలయం ముందు శాంతి యుతంగా ధర్నా చేస్తుండగా పోలీసులు మహిళలని చూ డకుండా ఆశాలపై విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ, ముందస్తు అరెస్టులను ఆపాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రగతిభవన్ ప్రజా భవన్‌గా ప్రక టించి ప్రజా సమస్యలను తెలుసుకుంటామని చెప్పి సమస్యలను విన్నవించేందుకు వచ్చే వారిపై నిర్బందాలు అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభు త్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలని, నిర్బంధం ప్ర యోగిస్తే చరిత్రలో ఏ ప్రభుత్వం మిగలలేదన్నారు. ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లు, ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్య త్‌లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, చంద్రకళ, చిట్టెమ్మ, శివమ్మ రాధా , వినీల, నారాయణమ్మ, మహేశ్వరి, లక్ష్మి, గాంధీనగర్, పిపి యూనిట్, అర్బన్ హెల్త్ సెంటర్ పీర్లగుట్ట, కడుకుంట్ల పి హెచ్‌సి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పెబ్బేరులో రాస్తారోకో

పెబ్బేరు: కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు స్థానిక సుభాష్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల మండల కార్యదర్శి దేవమ్మ మాట్లాడుతూ పని ఎక్కువ పారితోషికం తక్కువ అన్నట్లుగా తమ జీవితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమతో అనేక పనులు చేస్తూ చాలీచాలని పారితోషికం ఇస్తుందని కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ఆత్మకూర్: ఆశ వర్కర్లపై లాఠీచార్జి, అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆత్మకూరులో ఆశాకార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ ఆశల జిల్లా నాయకురాలు నవనీత మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలు, సీఐటీయూ నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజాపాలనంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక హామీలు అమలు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అక్రమ నిర్బంధాలతో కార్మికులను నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు ఆపి ఆశాల సమస్యలు పరిష్కరించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశ వర్కర్స్ పుష్పలత, నర్సమ్మ, పుష్పబాయ్, లావణ్య, ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో రాస్తారోకో చేస్తున్న ఆశా కార్యకర్తలు



ఆత్మకూరులో ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలు

విద్యుత్ కోతలపై అన్నదాత ఆగ్రహం

- సబ్ స్టేషన్ల ఎదుట ధర్నా

నవతెలంగాణ-పెబ్బేరు

విద్యుత్ కోతలతో పంటలు ఎండుతున్నాయని ఆగ్రహించిన రైతన్నలు మంగళవారం పెబ్బేరు మండలం గుమ్మడం 33/11 కేవీ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ స్టేషన్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురి కావడంతో మూడు రోజులుగా వ్యవసాయ బోరు మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో గుమ్మడం, తిప్పాయపల్లి గ్రామానికి చెందిన రైతుల పంటలు ఎండుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేసి తమ పంటలను కాపాడాలన్నారు. విద్యుత్ సరఫరా విషయాన్ని ఎమ్మెల్యే మెఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మా ట్లాడి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతుల ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండా రెడ్డి, తొండ బలరాముడు, జగదీశ్వర్ రెడ్డి, ఎల్.రవి కుమార్‌రెడ్డి, నేతుల రాజు, దామోదర్ రెడ్డి, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



గుమ్మడం సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

వనపర్తి రూరల్ : వనపర్తి మండలం సవాయిగూడెం, పెద్దగూడెం తండా, పెద్దగూడెం గ్రామాల పరిధిలోని వ్యవసాయ పొలాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలంటూ మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు నాచాహళ్లి సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి ఏడీ, ఏఈలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో వ్యవసాయ పొలాలకు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేదని ప్రస్తుతం విడుతల వారీగా సరఫరా చేస్తుండడంతో సరిపడ నీరు అందక కంకిదశలో ఉన్న పంటలు ఎండుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం 6 గంటలకు సరఫరాను నిలిపివేసి మధ్య రాత్రి 2 గంటలకు పునరుద్ధరిస్తున్నారని అర్ధరాత్రి పొలాలకు వెళ్లే క్రమంలో విషపురుగుల బారిన పడుతున్నా మని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ కాకుండా పగటిపూట నిరంతర విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే.మాణిక్యం, రైతు సమితి అధ్యక్షుడు నరసింహ, మార్కెట్‌కమిటీ మాజీ వైస్ చైర్మన్ హేశ్వర్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, ధర్మా నాయక్, నరేష్, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీకా నాయక్, మాజీ సర్పంచ్ కొండన్న, మనోహర్, కృష్ణ నాయక్, నాయకులు వెంకటయ్య, అంజి, శేఖర్, శివ రామకృష్ణ గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

పంటనష్టంపై ప్రభుత్వానికి నివేదిస్తాం



- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన వరి పంటలను కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. వెంకట్ రాములు అనే వరి రైతు పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సంకిరెడ్డిపల్లి లో మొత్తం ఎన్ని ఎకరాల్లో పంట నష్టం అయిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆరా తీయగా, వ్యవసాయ శాఖ సర్వే చేసిన ప్రకారం 170 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వడగండ్లు, అకాల వర్షం కారణంగా పంట నష్ట పోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వానికి పూర్తి వివరాలు నివేదిస్తామని తెలిపారు.

మోడల్ హౌస్ సందర్శన

కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ ను కలెక్టర్ సందర్శించారు. వేగంగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంకా మోడల్ హౌస్ నిర్మాణం ప్రారంభం కాని మండలాల్లో వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ పీడీ పర్వతాలు, డి ఈ విటోభా, ఉద్యాన శాఖ అధికారి అక్బర్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

ఆత్మకూరు: ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో రైతులు అత్యధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఆయన అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుముల్ గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఎక్కువ కాలం ఒకే పంట వేసే పద్ధతికి స్వస్తి చెప్పి పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలన్నారు. రైతులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, మన వద్ద కూడా ఆయిల్ పామ్ అద్భుతంగా పండుతుందన్నారు. నాలుగైదు నెలల్లో ఇక్కడే ప్రియునిక్ వారి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కాబోతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకి మెయింటెనెన్స్ చార్జీలు, డ్రిప్ వంటివి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. పంట సాగు అయిన తర్వాత పామ్ ఆయిల్ గింజలను కూడా కంపెనీ వారే కొనుగోలు చేస్తారన్నారు. ఈ ప్రాంతంలో ఎవరైనా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉంటే ఇతర ఏరియాల్లో సాగు చేస్తున్న వారి వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వం తరపున తీసుకువెళ్తామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 5500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు అవుతోందని వివరించారు. అనంతరం కలెక్టర్ ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ గ్రామ సమీపంలో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సాగు పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, తహసిల్దార్ చాంద్‌పాషా, ఇతర అధికారులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై దృష్టి సారించాలి

అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్ళ సహా ఎల్ఆర్ఎస్ పేమెంట్‌పై దృష్టి సారించాలని, అదేవిధంగా లక్ష్యాల ను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బిల్ కలెక్టర్ల తో పాటు మున్సిపాలిటీలో సిబ్బందిని అందరినీ పన్ను వసుల కోసం కేటాయించి వేగంగా వసూళు చేయాలన్నారు. ఇదివరకే రూ.1000 కట్టి దరఖాస్తు చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ ఫీజు పేమెంట్ చేసి రెగ్యులరైజ్ చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోకపోతే అనధికారిక లేఔట్ లపై చర్యలు తప్పవని యజమానులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు ఉన్నారు.

సాగు నీరందించకపోతే పంటలు ఎండుతాయి

- సీపీఎం మండల కార్యదర్శి వెంకటరాములు

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూరు, గోవింద హళ్లి గ్రామాలలోని పంట పొలాలకు సాగునీరు అందించకపోతే వందలో ఎకరాలలో వరి పంట ఎండిపోవడం ఖాయమని సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు అన్నారు. మంగళవారం గ్రామాలను సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. దంతనూరు గ్రామంలో 300 ఎకరాలలో వరి పంటను వేసుకున్న రైతులు సాగునీరు లేక విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ అధికారులు పరిశీలించి పంట పొలాలకు సాగునీరు అందించాలని సిపిఎం తరపున డిమాండ్ చేశారు. అదేవిధంగా గోవింద హళ్లి గ్రామంలో ఉన్నటువంటి రామ్ రెడ్డి బొంత దగ్గర చెక్ డ్యామ్ ఏర్పాటు చేస్తే అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందని పుష్కలంగా సాగునీరు అందుతుందని వెల్లడించారు. గ్రామ ప్రజలకు తాగునీటి వసతులు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.

ఒకవైపు పైపులైన్లు పగిలిపోవడంతో, మరోవైపు లీకేజీల పర్వం జరుగుతుండడంతో తాగునీటి సమస్య తలెత్తుతుందన్నారు. అధికారులు స్పందించి ప్రజా సౌకర్యానికి ఆటంకం కలగకుండా తాగునీటి ఎద్దడిని తీర్చాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చీర్ల ప్రసాద్, కోటకొండ చెన్నయ్య అయా గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

యువరైతు ఆత్మహత్యా యత్నం



నవతెలంగాణ-పెబ్బేరు

పొలంలో వేసిన బోరు ఇంకిపోయిందని ఆవేదనతో యువరైతు పురు గుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన పెబ్బేరు మండ లం అయ్యవారిపల్లిలో మంగళవారం చోటు చసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల వివరాల ప్రకారం అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన కురుకుంట్ల శ్రీకాంత్ పది సంవత్సరాల క్రితమే చార్టెడ్ అకౌంట్ పూర్తిచేసి ఉద్యోగం వైపు వెళ్లకుండా వ్యవసాయంపై మక్కువతో వారికి ఉన్న 15 ఎకరాల పొలంలో వ్యవసాయం చేస్తున్నాడు. పొలంలో ఆరు సంవత్సరాల క్రితం బోరు వేసి ఆరు ఎకరాల్లో బత్తాయి తోట సాగుచేస్తున్నాడు. ఇటీవల పక్క పొలం రైతు జనంపల్లి బుచ్చారెడ్డి బోరు వేసుకోవడంతో తన బోర్లలో నీరు ఇంకిపోయిందని, తన తోటకు నీరు చాలటం లేదని ఆవేదనతో మంగళవారం తెల్లవారుజామున బత్తాయి తోట దగ్గర సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గ్రామ సోషల్ మీడియా గ్రూప్‌లో పెట్టాడు. దాన్ని చూసిన గ్రామస్తులు, యువకులు వెంటనే అతన్ని చికిత్స కోసం పెబ్బేరు మండల కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు కర్నూల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ప్రస్తుతం కర్నూల్‌లో చికిత్స పొందుతూ ఉన్నాడు. శ్రీకాంత్‌కు తల్లి, తండ్రి ఇద్దరు సోదరులు ఉన్నారు.

శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి రూరల్

హైదరాబాద్, కొండాపూర్‌లో ఓ ఫంక్షన్ హాల్‌లో పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన మంగలి వెంకట్ రాములు మనవరాలు యశస్విని పుట్టు చీర కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సరిత తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల మహేష్, ఆర్యభవన్ శ్రీను, చీర్ల శేఖర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడొద్దు

- ఆత్మకూరు సీఐ శివకుమార్

నవతెలంగాణ-ఆత్మకూరు

యువత ఇటీవల ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడవద్దని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ యువత బెట్టింగులకు పాల్పడి డబ్బులు కోల్పోయిన సందర్భంలో ఇంటిలోని వారిని ఇబ్బంది పెట్టి, కొందరు ఇతరులకు చెప్పకుండా మన స్థానానికి గురై ఆత్మహత్య చేసుకోవడం లాంటివి అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కావున యువత క్రికెట్ బెట్టింగులు నిషేధమని ఆయన పేర్కొన్నారు .ఎవరైనా అయితే క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తే భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగాలకు అనర్హులు అవుతారు, కావున బెట్టింగులకు పాల్పడవద్దని ఆయన సూచించారు.

ఎన్‌పిఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా భాగ్యలక్ష్మి



నవతెలంగాణ-వనపర్తి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) మహిళా విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్‌గా వనపర్తి జిల్లాకు చెందిన భాగ్యలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మరో ఇద్దరు ఎన్నికయ్యారు. ఎన్‌పిఆర్‌డి మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు మార్చి 22, 23 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించగా, 15 జిల్లాల నుండి 100 మంది మహిళా వికలాంగులు హాజరు అయ్యారు. సదస్సులో రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. వనపర్తి జిల్లా నుండి కో కన్వీనర్ తనతోపాటు కమిటీ సభ్యులు మంగమ్మ లక్ష్మి ఎన్నిక అయ్యారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్ పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ సురేం దర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంజూరు చేసిన రూ. 10లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వీరేష్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చంటి, ఉమేష్ గౌడ్, రాముడు, శ్రీనివాస్,అశోక్, శివకుమార్, టీడీపీ రామన్ గౌడ్, గ్రామస్తులు వెంకట్రాంరెడ్డి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తికి బస్సుల సంఖ్య పెంచాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల నుంచి కల్వకుర్తికి బస్సుల సంఖ్య పెంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు. మండలం నుంచి ప్రయాణించే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మధ్యలో బస్సులు రావడం లేదని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అచ్చంపేట డిపో మేనేజర్ స్పందించి బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు మగాని ప్రశాంత్, ఉప్పునుంతల గ్రామ ప్రజలు మేడముని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పొలాల్లో ప్రస్తుతం ఆశిస్తున్న కాండం తొలుచు పురుగును నివారణకు రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు టీ.ప్రభాకర్ రెడ్డి, ఫ్యాక్ట్ కంపెనీ అధికారి హనుమంతు, వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్, 30 మంది రైతులు పాల్గొన్నారు.

పాలెం వెంకన్న హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం స్వామి వారి హుండీ లెక్కింపు నాగర్ కర్నూల్ దేవదాయ శాఖ జిల్లా పర్యవేక్షకులు వేంకటేశ్వరి, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మనుసాని విష్ణుమూర్తి ఆధ్వర్యంలో భక్తులచే నిర్వహించారు. జనవరి 23 నుంచి మంగళవారం వరకు వెంకన్న ఆలయం, శివాలయం పరిధిలోని హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయం రూ3,17,864, బంగారం 35 గ్రాములు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి వారికి మూడుపూలు, కానుకలు సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.రంగరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, జయంత్, శుక్లా, చక్రపాణి, మాజీ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు జగన్‌మోహన్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ రెడ్డి, ఆలయ సిబ్బంది ఆర్.శివకుమార్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రానికి చెందిన దాసోజు, శ్రీదేవి శ్రీనివాసులు గత కొంతకాలంగా అనారోగ్యంతో భారత బాధపడుతున్న విషయాన్ని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు తెలియజేయగా ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి చెక్కులను మంజూరు చేయించారు. ఇట్టి చెక్కులను మంగళవారం మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకుడు దండు నరసింహ, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి బాధితులు యాసోజు బాలయ్యకు రూ.40వేల చెక్కును, శ్రీదేవి నిరంజన్‌కు రూ.60వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ వార్డు మెంబర్ గడ్డి గోపుల ఎల్లయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, శశికళ శివశంకర్, కూర రాముడు, సింగిల్ విండో డైరెక్టర్ సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, సాయిలు, రాముడు, భరత్ ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని దిండి, చింతపల్లి, సదాగౌడ్, ఉల్పర, పోతారెడ్డిపల్లి పరివాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే కేసులు తప్పవని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిండి, చింతపల్లి పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లను మంగళవారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పండ్ల తోటలపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని శిరీష మంగళవారం తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వేసవిలో పశుగ్రాస యాజమాన్యం గురించి రాజేంద్రనగర్ శాస్త్రవేత్త బాలాజీ నాయక్ రైతులకు సవివరంగా తెలిపినట్లు ఆమె తెలిపారు. అలాగే ప్రస్తుతం పండ్ల తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ జె.శంకర్ స్వామి శాస్త్రవేత్త రైతులతో ముఖాముఖిలో వివరించారు. కార్యక్రమంలో పెద్దకార్పాముల ఏఈఓ జానకి రాములు, ఏఈఓలు బాలస్వామి, ముజీబ్, రవి, రవీందర్, సుధరాణి, అనిల్, మల్లేష్, వినోద్, రైతులు కొత్త బాల్ రెడ్డి, పరుమాల యాదగిరి, దొండ శ్రీనివాసులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు'

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తే పోలీసుల చేత అక్రమ అరెస్టులు చేయించి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి ఉద్యమాలు ఆపలేరని గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మండల గ్రామ పంచాయతీ కార్మికులను తెల్లవారుజామునే అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని, ఇలా అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఇలా అక్రమాలు చేసే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో వాటర్ మల్లయ్య, మదిలేటి, బాలేశ్వరమ్మ, గౌరమ్మ, రాముడు తదితరులు ఉన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తెలకపల్లి : మండల కేంద్రంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నూతన అధ్యక్షులు సన్నాయిల కుమార్ తెలిపారు. అధ్యక్షులుగా ఎస్.కుమార్, ఉపాధ్యక్షులు నేరేడుకొమ్మ హరీష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.ఆంజనేయులు, కోశాధికారిగా ఎస్.సాయి కిరణ్, ప్రచార కార్యదర్శిగా ఆర్.అజయ్‌లను ఎన్నుకున్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

చారకొండ : అచ్చంపేట ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి చారకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య పాల్గొన్నారు. మండలానికి సంబంధించిన కల్యాణం లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బలరాం గౌడ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు గోరేటి శివ, నాగర్‌కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైపాల్, కట్ట సహదేవ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 9 నుంచి ఎస్ఏ-2 పరీక్షలు

తిమ్మాజిపేట : నాగర్‌కర్నూల్ జిల్లాలో 1వ తరగతి నుంచి 9వ తరగ తుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 (ఎస్ఏ-2) పరీక్షలు ఏప్రిల్ 9 నుంచి 17 వరకు నిర్వహిస్తునట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఒకటి నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు సమ్మెటివ్-2 (ఎస్ఏ-2) పరీక్షలు ఏప్రిల్ 9 నుంచి 17 వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం ఈనెల 26వ తేదీ నుంచి మండలాల మండల వనరుల కేంద్రాల్లో ఆయా మండలాల్లోని అన్ని యాజమాన్య పాఠశాలలు ఎస్ఏ-2 ప్రశ్న పత్రా లను తీసుకోవాలని సూచించారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, ఏప్రిల్ 23న ఫలితాలు వెల్లడించాలని, అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని డీఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1100 వివిధ మాధ్యమాల పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సుమారుగా 1 లక్షకు పైగా విద్యార్థులు చదువుతున్నారని, వీరందరూ ఏప్రిల్ 9వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఎస్ఏ-2 పరీక్షలకు హాజరయ్యేలా సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుంచి 11:30 గంటల వరకు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు, ఉదయం 9గంటల నుంచి 11:45 8వ తరగతి వరకు, అదేవిధంగా ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు 9వ తరగతి విద్యార్థుల కు సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు ఎస్ఏ-2 సమర్థవంతంగా నిర్వర్తించాలని డీఈఓ తెలిపారు.

పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో..

కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామసీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని, దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం కల్వకుర్తి టీఎస్‌యూటీఎఫ్, కేవీపీఎస్ జిల్లాస్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం, రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే, అంబేద్కర్ జన జాతరలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్ష, అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు, సాంఘిక బహిష్కరణలు, జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు. కుల వివక్ష, అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు. యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు. కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, పులిజాల అశోక్ న్యాయవాది, గుండె మల్లేష్, అంబేద్కర్ జాతర నాయకుడు సుధాకర్, కేవీపీఎస్ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ బాలమణి, కో-కన్వీనర్ స్వాతి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు టి.చిన్నయ్య, పరమేశ్వరయ్య, ఏ.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయమంటే అరెస్టు చేస్తారా..!

- ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధం పర్వతాలు



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఎన్నికలకు ముందు తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని హైదరాబాద్ వెళ్లిన ఆశా కార్యకర్తలను, సీఐటీయూ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమైన చర్య అని సమస్యలు పరిష్కరించమని అడుగుతే అక్రమంగా అరెస్టు చేస్తారా అని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధం పర్వతాలు ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శకుంతల, సువర్ణ, లక్ష్మి, జ్యోతి, శోభ, శివరాణి, లక్ష్మి, జయశ్రీ, వెంకటమ్మ, శివమ్మ, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ, కృష్ణమ్మ, లక్ష్మీ, భారతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లాపూర్ ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శివలీల, ఓకులా దేవి, జ్యోతి, మల్లికాంత, అరుణ, మమత, కనకలత, వరలక్ష్మి, లక్ష్మి, సుజాత, మహాలక్ష్మి, సునీత, కొల్లాపూర్, పెంట్లవెల్లి మండల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రాధ, సునీత, గౌసియా బేగం, అనిత, ఫాతిమా, ఉష, మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : హక్కులు అడిగితే అరెస్టు చేస్తారా అని ప్రభుత్వ అక్రమ అరెస్టులను నిరసిస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజినపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, సీఐటీయూ జిల్లా నాయకులు సుభాకర్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చంద్రశేఖర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వసుంధర, కృష్ణవేణి, జయమ్మ, అలివేల, పార్వతి, శ్రీదేవి, విజయనిలా, వెంకటమ్మ, వరలక్ష్మి, భాగ్యమ్మ, నాగేశ్వరి, తిరుపతమ్మ కృష్ణవేణి, ఆశ వర్కర్లందరూ పాల్గొన్నారు.

వంగూరు : ప్రభుత్వం వైఖరిని వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల అధ్యక్షురాలు సూర్యకళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి, యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రకళ, సుమలత, సూర్యకళ, జ్యోతి, అలివేల, పద్మ, లక్ష్మమ్మ, ధనమ్మ కవిత, సైదమ్మ, వసంత, తిరుపతమ్మ, అనసూయ, వెంకటమ్మ, సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదు వెళ్లిన ఆశాలపై ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పీహెచ్‌సీ అధ్యక్షురాలు రాణి, వర్షిత, హసీనా, నీలమ్మ, శారద, భాగ్యమ్మ, సునీత, కురువమ్మ, శకుంతల, కృష్ణవేణి, కరుణ, లలిత, సైదమ్మ, రేవతి, పద్మ, అస్లీ, మాధవి, బాలేశ్వరమ్మ, సరిత ఉన్నారు.











'కుల, ఆదాయ ధ్రువపత్రాలను మంజూరు చేయాలి'





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలని, మండల కార్యాలయంలో అధికారులను అందుబాటులో ఉంచాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కోడేరు మండల డిప్యూటీ తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.శివశంకర్ వరప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కుల, ఆదాయ ధ్రువపత్రాలు జతపరచాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ తహసీల్దార్ కార్యాయంలో అధికారులు, ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడం వల్ల యువతీ, యువకులు రోజులు తరబడి ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5వ తేదీ వరకే ఉండడంవల్ల ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ స్పందించి కుల, ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే జారీ చేసే విధంగా, సంబంధిత అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నాగేంద్ర, శ్రీను, శేఖర్, సుమంత్, విష్ణు, పండు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : కుల ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే జారీ చేయాలని, గిర్దావరినీ అందుబాటులో ఉంచాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు, డీవైఎఫ్ఐ నాయకులు సురేష్, మల్లేష్, బాలు, అంజి, శివ పాల్గొన్నారు.

27న పాలెం డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండలంలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు ఒక ప్రముఖ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాను జిల్లాలోని 33ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా లేదా ఐటిఐ విద్యార్హతల గల నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన వారందరికీ 26 రోజులు పాటు హైదరాబాద్‌లో ఐఫోన్ పరికరాల తయారీ పై ట్రేయినింగ్ ఇస్తూ రూ.15 వేలు జీతంతో పాటు ఉచిత రవాణా, భోజనం సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావునా ఈ జాబ్ మేళాలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని కోరారు.

కేసీఆర్, కేటీఆర్, హర్షవర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామంలో వరదల సమయంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పెద్ద వాగు దగ్గర ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయారు. వెంటనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రూ.9 కోట్లు మంజూరు చేయించారు. తదనంతరం ఏప్రిల్ 13, 2023న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రూ.9 కోట్లతో బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈరోజు పూర్తి అయిన బ్రిడ్జ్ దగ్గర బీఆర్ఎస్ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చిత్రపటాలకు సంతోషం వ్యక్తం చేస్తూ పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రాంచందర్ యాదవ్, ఎఫ్ఆర్‌సీ చైర్మన్ బాలు నాయక్, మాజీ సర్పంచ్‌లు దశరత్, వేణు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఒరే మల్లయ్య, శేషన్న తదితరులున్నారు.

ఉరేసుకుని కార్మికుడు మృతి

నవతెలంగాణ-వెల్దండ

మండలంలోని రాచూరు గ్రామ సమీపంలోని వింటేజ్ కాఫీ కంపెనీలో పని చేయడానికి 20 రోజుల క్రితం వచ్చిన బీహార్ రాష్ట్రానికి చెందిన మోహిత్ కుమార్(21) సోమవారం రాత్రి ఉరేసుకుని మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే బీహార్ రాష్ట్రం ఔరంగాబాద్ జిల్లా కస్తూరిపురికి చెందిన మోహిత్ కుమార్ 20 రోజుల క్రితం మండల పరిధిలోని రాచూరు గ్రామంలోని కాఫీ కంపెనీలో కార్మికునిగా విధుల్లో చేరాడు. గత మూడు రోజుల నుంచి పనికి వెళ్లకుండా గదిలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి ఇద్దరు స్నేహితులు లోపల గదిలో నిద్రించగా మోహిత్ కుమార్ ఆరుబయట నిద్రించినట్టు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో కొద్ది దూరంలో ఉన్న వ్యవసాయ పొలంలోని షెడ్డులో ఉరేసుకుని మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి పరిశీలించి మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నేడు మేకల సంత బహిరంగ వేలం

చారగొండ : మండల కేంద్రంలో బుధవారం మేకల, గొర్రెల సంత వేలం నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.గణేష్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎండీ.ఇసాక్ హుస్సేన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. సంతకాల పరిమితి 12 నెలలుగా నిర్ణయించారు. వేలంపాటలో సంత సొంతం చేసుకున్న వారు ఏడు ఖాళీ చెక్కులు కలిపి ఇవ్వవలెను. వంద రూపాయల బాండ్ పేపర్ మీద లీజ్ అగ్రిమెంటు రాయించుకోవాలి. యాభై శాతం డబ్బులు కట్టాలి. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

'సుంకిరెడ్డి' జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

- 75 కార్పొరేట్ కంపనీల ఇంటర్వ్యూ
- హాజరైన 4వేల మంది అభ్యర్థులు
- ఉద్యోగంలో నైపుణ్యత ప్రదర్శించాలి
- సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి, టాస్క్ సీఓఓ, ఐక్యతా పాండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



సీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిరుద్యోగులు, కంపెనీ యాజమాన్యాలతో కిక్కిరిసిపోయింది. ఐక్యాతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఒక వైపు నిరుద్యోగులు ఉద్యోగం కోసం వచ్చి కంపెనీల ముందు సర్టిఫికెట్‌ల ధృవీకరణ మరోవైపు ఫంక్షన్‌హాల్ ప్రాంగణం అంతా సందడిగా మారింది. కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలకు 75 కార్పోరేటు కంపెనీలు వచ్చాయి. సాయంత్రం వరకు 4వేల మంది నిరుద్యోగులు తమకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కంపెనీలకు తమ సర్టిఫికేట్లను చూయించారు. బీఎస్సీ, బీఈడీ, పీజీ, బీటెక్, డిగ్రీ, ఇంటర్, ఎస్ఎస్‌సీ వంటి చదువులు పూర్తి చేసినవారితో పాటు చదువు లేని వారు గృహిణీలు సైతం ఉద్యోగం కోసం వచ్చారు. తాము ఏదైనా ఉద్యోగం చేస్తే.. తమ కుటుంబం బాగుపడుతుందన్న నమ్మకం మాకుందని అందుకే సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన జాబ్‌మేళాకు మేము సైతం వచ్చామని నిరుద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



నాకు ఉద్యోగం వస్తుందన్న నమ్మకాని ఐక్యతాపౌండేషన్ కల్పించింది..



నేను డిగ్రీ పూర్తి చేసి బీఈడీలో ఉత్తీర్ణత సాధించాను. పలు మార్లు టెట్, రాసి డీఎస్సీలో పోటీ పడ్డాను. అయినా ఉద్యోగం రాలేదు. నా భవిష్యత్తు ఏంటని కుటుంబాన్ని ఎలా నడపాలని అనుకుంటున్న సమయంలో ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన జాబ్‌మేళా నాకు భరోసా కల్పించింది. జనారణ్యం అయిన హైదరాబాద్‌లో నేడు ఉద్యోగం వెతకడం కంటే ఇక్కడికి వచ్చిన కంపెనీలో పని చేయడమంటే నాకు ఆనందంగా ఉంది. ఉద్యోగం వస్తే.. తప్పకుండా నేను కంపెనీలో నమ్మకంగా పనిచేస్తాను. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఉద్యోగం రావాలని కోరుకుంటున్నాను.

- మరాఠి శ్రీశైలం, తిమ్మరాసిపల్లి, కల్వకుర్తి మండలం.

ఉన్నత చదువులు చదివినా ఉద్యోగం రాలేదు..



నేను పీజీ పూర్తి చేశాను. మా కుటుంబం కష్టపడి చదివించారు. నాకు ఏ ఉద్యోగం రాకపోయేసరికి నిరూత్సాహానికి గురయ్యాను. ఐక్యతా పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో హేట్రో కంపెనీ దగ్గరికి వెళ్లాను. నా సర్టిఫికెట్లు పరిశీలించారు. ఉద్యోగం వస్తుందని చెప్పారు. రెండు రోజుల్లో నీకు సమాచారం ఇస్తామన్నారు. నాకు ఆనందంగా ఉంది. పీపీ పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలు రావని ఇక ప్రయివేటు కంపెనీలే దిక్కని అనేక మంది అన్నారు. అయితే.. నాకు ఎక్కడికి పోవాలో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఇటువంటి క్లిష్టసమయంలో సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి మా జీవితానికి భరోసా కల్గించేలా జాబ్ మేళా నిర్వహించడం ఆనందంగా ఉంది. నాకు జాబ్ వస్తే మా కుటుంబం సంతోషంగా నడుపుతాను.

- ఆంజనేయులు, పెద్దాపూర్, వెల్దండ మండలం.

మార్గదర్శకుడు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి..



నేను ఇంటర్ చదివాను. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల పై డిగ్రీ చదువుకు వెళ్లలేదు. నాకాళ్లమీద నేను నిలబడటానికే ఉద్యోగం కావాలని కోరుతున్నాను. అందుకే జాబ్‌మేళా ఉన్నదని తెలిసి ఇక్కడికి వచ్చాను. ఇక్కడ రెండు, మూడు కంపెనీలలో ఇంటర్వ్యూకు వెళ్లాను. వారు రెండు రోజుల్లో నాకు సమాచారం ఇస్తామని చెప్పారు. ఉద్యోగం వస్తే.. చక్కగా విధులు నిర్వహిస్తూ.. మా అమ్మ, నాన్నను పోషిస్తాను.

- మీసాల దీపిక, ఆమన్‌గల్.

ఉద్యోగంలో నైపుణ్యత ప్రదర్శించాలి..



జాబ్‌మేళాలో ఉద్యోగం పొందిన యువత తమ నైపుణ్యాన్ని ప్రదరిశంచాలి. ప్రభుత్వ ఉద్యోగ మాయలోనుంచి యువత బయటపడాలి. చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగమే రావాలన్న నమ్మకంతో నిరుద్యోగ యువత ఉన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఇండియన్‌లు ప్రతినెల లక్షల్లో సంపాదిస్తున్నారు. వీరంతా ప్రభుత్వ ఉద్యోగులేం కాదు. నేడు ప్రయివేటు కంపెనీలో సైతం నెలకు రూ.లక్షకు పైనే సంపాదిస్తున్నారు. ఉద్యోగం ఏదనేది కాదు ముఖ్యంగా మనం పట్టుదలతో కృషి చేస్తే.. కంపెనీలు ఇచ్చే వేతనంలో ఆనందం ఉంటుంది. కంపెనీ అభివృద్ధిలో మన భాగస్వామ్యం ఉంటుంది. అందుకే యువత నిర్వీర్యం కాకుండా ఏదైనా ఉద్యోగం సంపాదించి ప్రయోజకులు కావాలి.

- సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి, టాస్క్ సీఓఓ, ఐక్యతా పౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు.

ఉద్యోగం ఏదైనా విధులు నిర్వహిస్తాను..



నేను డిగ్రీ వరకు చదివాను.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం కోసం కొన్ని రోజులు ఎదురు చూశాను. నోటిఫికేషన్లు పడ్డాయి. కానీ కుటుంబ భారం వల్ల నేను పోటీ పడలేకపోయాను. ఇప్పుడు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో నాకు జాబ్ వస్తుందని నమ్ముతున్నాను. సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లోకి వచ్చిన కంపెనీలను చూస్తే నాకు ఉద్యోగం వస్తుందన్న నమ్మకం కుదిరింది.

- మంజుల, ఆమనగల్.

ఫోక్సో కేసులో నిందితునికి.. 25ఏళ్ల జైలు శిక్ష



- బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం
- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కోర్టులో ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న వేముల అభిలాష్‌పై నేర నిరూపణ అయినందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 25ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు, రూ.60 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని సూచించారు.

వివరాల్లోకి వెళితే..

నారాయణపేట మండలానికి చెందిన మైనర్ బాలికను వేముల అభిలాష్ తండ్రి వేముల కుమార్,(21) బుద్వేల్, రాజేంద్రనగర్, హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఇంతకుముందు హైదరాబాద్ బుద్వేల్‌లో పనిచేస్తున్న సమయంలో తమ అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించిన వ్యక్తి మార్చి 1, 2024, మా అమ్మాయి కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా అన్పూర్ దగ్గర మా బంధువుల పెళ్లికి వెళ్లి సాయంత్రం 5గంటల సమయంలో నారాయణపేట కొత్త బస్టాండ్ లో ఉండగా అభిలాష్ తమ కూతురికి మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి బుద్వేల్‌లో ఓ ఇంట్లో ఉంచి మైనర్ బాలికపై పలు మార్లు అత్యాచారం చేశాడని తండ్రి ఫిర్యాదు మేరకు.. మార్చి 2, 2024న నారాయణపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి, సీఐ శివశంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. డీఎస్పీ నల్లపు లింగయ్య సూచన మేరకు.. ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బి.కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ జే.విజయ్ కుమార్, హెచ్ జీ మీర్జా బేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరనిరూపణ కావడంతో మార్చి25, 2025న నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.60వేల జరిమానా విధించడం జరిగిందని, బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైన మహిళలను, అమ్మాయిలను వేధించిన, హింసించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

మునిసిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ భోగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు కమిషనర్‌కు వివరించారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా చెత్త సేకరించే ఆటో డ్రైవర్లు, పార్కు ,డివైడర్ మొక్క ల సంరక్షణ కార్మికులుగా పనిచేస్తున్న 20 మంది స్వచ్ఛ కార్మికులకు కనీస వేతనం కాంట్రాక్టర్ చెల్లించడం లేదని, పీఎఫ్ అమౌంటు కార్మికుల ఖాతాల్లో రెగ్యులర్గా జమ చేయట్లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంటాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికుల వలె స్వచ్ఛ కార్మికులకు కూడా యూనిఫార్మ్ సబ్బు, నూనెలు తదితర ప్రభుత్వం నుంచి అందే సౌకర్యాలను అందించాలని కోరారు. మరణించిన కాంటాక్ట్ , అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికునికి కుటుంబంలో వారసులు లేనిచో ఆ స్థానంలో బయటి వారికి ఇవ్వకుండా స్వచ్ఛ కార్మికులకు అవకాశం కల్పించాలని, స్వచ్ఛ కార్మికులకు సొసైటీలను ఏర్పాటు చేసి థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ నుంచి విముక్తి కల్పించాలని కోరారు. తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తన పరిధిలో లేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకొని వెళతానని కమిషనర్ తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మున్సిపల్ కోశాధికారి కే.సాయిలు స్వచ్ఛ కార్మికులు బాలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన : ఎంఈఓ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలో మొత్తం 7 పాఠశాలలు పీఎం శ్రీ పాఠశాలల కొరకు ఆన్‌లైన్ వివరాలను నమోదు చేయడం జరిగిందని వాటిలో మంగళవారం జెడ్పీ హెచ్ఎస్ కొల్లంపల్లి, జెడ్పీ హెచ్ఎస్ జాజపూర్ పీఎం శ్రీ పాఠశాల ఆన్‌లైన్ కొరకు అప్లికేషన్‌లోని వివరాలను మండల విద్యాధికారి బాలాజీ టీం శ్రీకాంత్, రాములు ఆన్‌లైన్లో అప్లై చేసిన పీఎం శ్రీ పాఠశాలకు అప్లికేషన్‌లోని వివరాలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య , ఉపాధ్యాయుల సంఖ్య ,ఎలక్ట్రిసిటీ , పీఎం పోషణ్ స్కీం , టాయిలెట్స్ , కిచెన్ గార్డెన్ , స్కూల్ బిల్డింగ్ , లైబ్రరీ , తల్లి దండ్రుల సమావేశాలు , తరగతిగదులు ,లర్నింగ్, మెటీరియల్ , టీఎల్ఎం కంప్యూటర్స్ జాతీయస్థాయిలో అవా ర్డులు వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ టీం శ్రీకాంత్, రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి ,హెచ్.భాను ప్రకాష్ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

- భీష్మరాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు కే.రాజ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

పండుగలు ప్రజల్లో సోదర భావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట ఈద్గా కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో నారాయణపేటలోని ఆయన నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు కే.రాజ్‌కుమార్‌రెడ్డి పండ్లను తినిపించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టరేట్ అందుకున్న కే.రాజ్ కుమార్ రెడ్డిని ముస్లిం లు పూల మాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లింలు ఎదు ర్కొంటున్న పలు సమస్యలను కే.రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను తెలుసుకున్న ఆయన అయాసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అబ్దుల్ సలీం, జాకీర్ హజారి, దస్తగీర్ చాంద్, మొయినుద్దీన్, మొహమ్మద్ తఖీ మొజిన్, గౌస్, ఆరీఫ్, మొహ్మద్ ఇస్మాయిల్ హజారి, ఈజాజ్ మఢ్కీ, మొజిన్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, మన్నె గోపాల్, శివరాజ్, నర్సింహులు, చామకూర నగేష్, ఎం.సంతోష్, నందుకుమార్, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ఆర్పీలకు రూ.20 వేల వేతనం చెల్లించాలి : సీఐటీయూ

నారాయణపేట :ఆర్పీలకు కనీస వేతనం రూ.20 వేల వేతనం చెల్లిం చాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యం కల్పించాలని, ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని , పెండింగ్‌లో ఉన్న 6 నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ ,ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షులు సౌభాగ్య లక్ష్మీలు డిమాండ్ చేశారు. మంగళవారం చలో హైద రాబాద్ బయలు దేరుతున్నారని ఆర్పీలను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచడం దారుణ మన్నారు. ఆర్పీల ఇండ్లలకు పోలీసులు తెల్లవారు జామున వెళ్లి అక్రమంగా అరెస్టు చేశారని విమర్శిం చారు. ఆర్పీలపై ప్రభుత్వం నిర్బంధం మాను కోవాలని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో లింగమ్మ, జయంతి రెడ్డి, గౌసియ, లక్ష్మి సుజాత తదితరులు ఉన్నారు.

చీరల పంపిణీ

మహబూబ్‌నగర్ డెస్క్ : ప్రతి ఒక్కరూ రానున్న రంజాన్ పండుగను ఘనంగా సంతోషంగా జరుపుకోవాలని డాక్టర్ మక్బుల్ అహ్మద్ భాషా అన్నారు . రంజాన్ పండుగ సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లో డాక్టర్ మక్బుల్ అహ్మద్ పాషా ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్వర్ బాగు, అఫ్జల్ అహ్మద్, అబ్దుల్ రజాక్ , మొహమ్మద్ ఇలియాస్ , అబ్దుల్ హక్ , మహబూబ్ , అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వినూత్న ఆలోచనలతో ..

వ్యాపారరంగంలో ముందుకుసాగాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

వ్యాపార రంగంలో మహిళలు కొత్తకొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం, దేశంలోనే మహిళా సమాఖ్య ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ఇదే కావడంతో నారాయణ పేట జిల్లాకు ఎంతో పేరు, ప్రఖ్యాతలు వచ్చాయని, జిల్లా మహిళలు సాధించిన గొప్ప విజయమని కలెక్టర్ అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దగ్గర వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో మంగళవారం జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో రాణిస్తారని, పొదుపు అంటేనే మహిళలు... మహిళలు అంటేనే పొదుపు అనే నానుడి మాట ఉందన్నారు. మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగ డానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ప్రభుత్వం మహి ళలకు ఆర్టీసీ బస్సులు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఇస్తోందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్ ఏర్పాటుతో నారాయణ పేట జిల్లాకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని, అదే విధంగా ఇంకా ఏదైనా వినూత్నంగా ఆలోచించి వ్యాపార పరంగా జిల్లా మహిళా సమాఖ్య మరో ముందడుగు వేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా సమాఖ్య సభ్యులు అందరూ చర్చించి ఇంకా వేరే ఏదైనా వ్యాపారం చేయాలని అను కుంటే డీఆర్డీఏ కు తెలపాలన్నారు. మహిళా సమాఖ్యల సభ్యులకు తాము అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ భరోసా ఇచ్చారు. మక్తల్ లోనూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయాలని ఉందని, మక్తల్ ఎంపీడీఓ కార్యాలయం పక్కన ప్రభుత్వ స్థలం ఉందని, ఆ స్థలం సమాఖ్య కు ఇప్పిస్తే అక్కడ తాము పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేసుకుంటామని మక్తల్ మండల మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలో రెండో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే మంచిదే అని, హైవే పక్కన స్థలంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెప్పారు. మక్తల్‌లో ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలం విషయమై తాను మక్తల్ తహసీల్దార్, ఎంపీడీఓలతో మాట్లాడి వివరాలు తెప్పించుకుంటానని తెలిపారు. మహిళలు సూపర్ మార్కెట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఆన్ లైన్ మార్కెటింగ్ చేయడం లాంటి వ్యాపారాలను ఎంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో జిల్లాకు చెందిన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు ఓ వెబ్‌సైట్ ఉందని, ప్రస్తుతం ఆ వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్ విక్రయాలు చేయవచ్చని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఏదో ఒకటి ఆలోచించ కుండా వారం రోజులు సమయం తీసుకుని ఏ వ్యాపరమైతే బావుంటుంది అని బాగా ఆలోచించిన తర్వాతే మరోసారి నిర్వహించే జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో అభిప్రాయం చెప్పాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్ ను, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్రకళలను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులను కలెక్టర్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, జిల్లా సమాఖ్య కార్యదర్శి, కోశాధికారి, అన్ని మండలాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు రూ.18వేలు అమలు చేయాలి

- ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. బాలమణి



నారాయణపేటలో

నవతెలంగాణ - నారాయణపేట

మాది ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలు సోమవారం తమ హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత సీఎం ఎన్నికల సమయంలో ఆశాకార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశాకార్యకర్తలు



హైదరాబాద్‌లోని కోటి కమీషనరేట్ ఎదుట ధర్నాకు చేరుకుంటే ఈ ప్రభుత్వం ఆశా కార్యకర్తలను కర్కశంగా అణచి వేసిందని నిర్దాక్షణంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించిందని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాల మణి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ మంగళవారం ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. పోలీసుల చేత ఆశాకార్యకర్తలను అరెస్టు చేయిస్తే ఉద్యమం ఆగదని హెచ్చరించారు. 24 గంటలుగా ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ఆశా కార్య కర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఎం స్పందించి ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి15 నెలలు గడుస్తున్న ఆశా కార్య కర్తలకు ఇచ్చిన హామీల విషయం నోరు మెద పడం లేదని విమర్శించారు. దీంతో ఆశా కార్యకర్తలు ఆందోళన చెంది ఉద్యమం బాట పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌ల సాధన కోసం భవిష్య త్‌లో జరిగే ఉద్యమంలో ఆశా కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఆశా కార్య కర్తల నిరసన కార్యక్రమానికి వికలాంగుల హక్కు ల వేదిక జిల్లా కార్యదర్శి కే. కాశప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ నిరసనలో 60 మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.18వేలు చెల్లించాలి : సీఐటీయూ

మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల పట్ల నిరంకుశ వైఖరి నశించాలని ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి అన్నారు. తెలంగాణ ఆశా వర్కర్స్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పీ హెచ్‌సీ అధ్య క్షురాలు పద్మ అధ్యక్షతన ఊట్కూర్ మండలంలోని పులిమామిడి పీహెచ్ సీ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. అలాగే ఊట్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలోకి ఇచ్చిన హామీలు అమలుచేయాలని సోమవారం కమిషనరేట్ ముందు ధర్నా కార్యక్రమానికి వెళ్లిన ఆశాలపట్ల నిర్బంధాన్ని ప్రయో గించడంతో అనేకమంది గాయాల పాలయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని , పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పిం చాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశాల సమస్యలకు ముందుకు రాకపోతే ఉద్యమం అద్భుతంగా మారే అవకాశం ఉందని, అనంతరం జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శివపుగౌడ్ మాట్లాడుతూ ఆశాలు చేస్తున్న పోరా టానికి తెలంగాణ రైతు సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని మీ పోరాటాల్లో మేము భాగస్వామి అవుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పరాదని, వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జైనాబి,ఆషాభి, సంతోష, రేణుక,పద్మ, సంధ్యారాణి, మణెమ్మ,చెన్నమ్మ, సావిత్రి, బాలమ్మ, పద్మ, అనురాధ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ..

మాగనూరు మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా కోటి కమిషనర్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమానికి బయలుదేరిన ఆశా కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసగుల్పి ఇక్కడికి అరెస్టు చేయడమే కాకుండా శాంతి యుతంగా సామరస్యంగా నిరసన తెలుపడానికి వచ్చిన ఆశా కార్యకర్తలను మహిళలని చూడకుండగా లాఠీచార్జి చేసి పోలీస్ స్టేషనుకు తరలించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ యూనియన్ పిలుపు మేరకు మాగనూరు మండల కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి భగత్ సింగ్ చౌరస్తాలో ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశావర్కర్ల సమస్యలపై చర్చించి రూ.18 వేల వేతనం ఇవ్వాలని, కమీషనర్ ఆఫీసు వద్ద ఆషాలు పోరాటాలు చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశాకార్యకర్తలు సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం కమీషనర్ ఆఫీస్‌కు వస్తుంటే జిల్లాల నుంచి ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశాకార్యకర్తల రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆశా వర్కర్లకు మద్దతుగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భరత్ కుమార్ , డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు మాట్లాడుతూ ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలలోపు ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, లేనిచో వారు చేసిన కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాలు పాల్గొంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ, మాగనూరు మండల ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతమ్మ, కార్యదర్శి సత్యమ్మ పారి జాత, అనిత, అనంతమ్మ, కృష్ణ మండల నాయ కురాలు అనురాధ, పద్మ సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

రాష్ట్ర ప్రభుత్వం ఆశాలోకి ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోమవారం కమిషనరేట్ ఎదుట ధర్నా కార్యక్రమానికి వెళ్లిన ఆశాలపట్ల నిర్బంధాన్ని ప్రయోగించడం కాకుండా అనేకమంది గాయాల పాలయ్యారని, ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం మక్తల్ పట్టణంలో అంబేద్కర్ చౌక్‌లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు కర్ని పీహెచ్‌సీ అధ్యక్షురాలు గోవిందమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలపట్ల నిర్లక్ష్య వైఖరిని వీడి సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు యశోద, సుజాత, అమీనా బేగం, ఇందిరా, మాట్లాడుతూ పోరాటాల్లో మేము భాగస్వాములం అవుతామని తెలిపారు.రు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పరాదని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. వెంకటమ్మ, అనురాధ, అనిత, లక్ష్మి పార్వతమ్మ, రక్షిత బేగం, సంతోష,రేణుక,పద్మ,, సావిత్రమ్మ , బాలమ్మ, పద్మ, అనురాధ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - మరికల్

ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మరికల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇందిరా గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ఇందిరా గాంధీ చౌక్‌లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ నెల 24న జరిగిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసు చే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు రూ.18 వేల వేతనం ఇవ్వాలని అడుగుతుంటే ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించటం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంఘటిత ,అసంఘటిత స్కీమ్ వర్కర్ల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఎక్కడికక్కడే నిర్బంధిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా సమస్యలు తెలుపుకునే హక్కు కూడా లేకుండా పోయిందని అన్నారు. ఆశా వర్కర్లు శాంతియుతంగా తమ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌ను కలవడానికి చలో హైదరాబాద్ నిర్వహి స్తుంటే ప్రభుత్వం నిర్బంధకాండను ప్రయోగించడం సరైందికాదని , దానిని విరమించుకొని ఆశా వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిచో ఆశా వర్కర్ల ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా రూపకల్పన చేసి ఈ రాష్ట్రాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ మరికల్ మండల నాయకులు అనురాధ, కవిత, నిర్మల , అంబిక, నర్మధ, భాగ్యలక్ష్మి భారతి, చంద్రకళతో పాటు తదితరులు పాల్గొన్నారు.


మక్తల్‌లో..


మరికల్‌లో..

అక్రమ అరెస్టులను ఖండించండి :సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ హామీ మేరకు.. వీవోఏలకు కనీసం వేతనం రూ. 20 వేలు చెల్లించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యం కల్పించాలని, ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని మంగళవారం చలో హైదరాబాద్ బయలు దేరుతున్న నారాయణపేట మండల వీవోఏ లను, జిల్లా వ్యాప్తంగా ఉన్న వీవోఏ లను ప్రభుత్వం పోలీసుల చేత అక్ర మంగా అరెస్టులు చేయించి పోలీస్ స్టేషన్ లలో ఉంచడం దారుణమని సీఐ టీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ విమర్శించారు. వీవోఏల ఇళ్లకు ఉదయాన్నే పోలీసులు వెళ్లి తెల్లవారుజాముననే అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. రాములు, వెంకటయ్య, అనిత, నర్సింహ తదితర వీవోఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో సహకరిస్తున్న వీవోఏలకు కనీస వేతనం అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.

విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యం

- షీ టీం పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థి దశలో క్రమశిక్షణ ముఖ్యం అని షీ టీం పోలీసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ స్కూల్లో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై, షీ టీమ్ నిర్వహిస్తున్న విధులు, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశాలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటాం, మహిళల భద్రతే మా బాధ్యత, చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుపై దృష్టి సారిం చాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి సెల్‌ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందని, దానికి అలవాటు పడి బానిసలు కావద్దని, విద్యార్థి దశ చాలా కీలకం, కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని, మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళన గా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ నం. 8712670398 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ యామిని, ఉపాధ్యాయులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

టిప్పర్ పట్టివేత



నవతెలంగాణ - క్రిష్ణా

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం మట్టిని తరలిస్తున్న టిప్ప ర్‌ను తహసీల్దార్ క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించి విచారించగా అనుమతి లేకపో వడంతో పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మా ట్లాడుతూ అనుమతి లేకుండా నల్ల మట్టి, ఇసుక మొరంను తరలిస్తే వారిపై శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదే సంద ర్భంలో అనుమతి లేకుండా తరలిస్తున్నా ఇసుక టిప్పర్‌ను కృష్ణ మండల పోలీ సులు సోమవారం జామున పట్టుకున్నట్లు పేర్కొన్నారు. టైరోడ్ నుంచి చేగుంట వైపుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓటిప్పర్‌ను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్ఐ ఎస్ఎం నవీన్ మాట్లాడుతూ అను మతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
బుధవారం మార్చి 26, 2025 www.navatelangana.com

ప్రతికేసులో క్వాలిటీ విచారణ చేపట్టాలి

- ఆయా సమస్యలపై.. ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలి
- రాత్రి వేళల్లో విసిబుల్ పోలీసింగ్ పెంచాలి
- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆయా సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులకు న్యాయం చేయడం ద్వారా ప్రజల్లో పోలీస్‌లపై ఉన్న నమ్మకం మరింత పెరుగుతుందని, ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదై పెండింగ్‌లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించి సత్వర పరిష్కారంకు బాధ్యతగా కృషి చేయాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించి ఓల్డ్ యూఐ గ్రేవ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులు, కాంటెస్టెడ్ కేసులపై రివ్యూ నిర్వహించారు. నమోదైన కేసులలో శిక్షల శాతంను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహిచారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లపరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో విచారణ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ ,ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయా లన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలనీ, కోర్టులలో పెండింగ్ ఉన్న సీసీ నెంబర్‌లు త్వరగా తీసుకోవాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలనీ, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు.ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరిత గతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. వేసవి కాలం సందర్భంగా దొంగతనాలు జరగకుండా రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని అన్నారు. మహిళా శక్తికి స్ఫూర్తిగా నిలిచిన మహిళా పోలీస్ అధికారులు సైతం గస్తీ నిర్వహించడంతో పాటు వారి ద్వారా మహిళా కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు కేసుల ఛేదనపై అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపీ ప్రకారం విచా రణ చేపట్టి కేసులు ఛేదించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి సారించాలని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా గూడ్స్ వాహనాలలో కూలీలను తరలించే వారిని గుర్తించి జరిమానాలు, వాహనాలు సీజ్ చేయడం వంటివి చేయాలని, అవసరమైన చోట ఆర్గనైజ్డ్ వెహికల్ చెకింగ్ నిర్వహి ంచాలని అన్నారు.ఆయా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, గస్తీ సిబ్బందిని పెంచీ రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సింపుల్ హర్ట్, ల్యాండ్ డిస్ప్యూట్ కేసులలలో ఇరు వర్గాలను బైండోవర్ చెయ్యాలని సూచించారు. ఇసుక, పీడీఎస్ రైస్ ఎట్టి పరిస్థితులలో అక్రమ రవాణా జరగకుండా చూడాలని, సీసీ కెమెరాలను ప్రతి రోజూ మానిటర్ చేయాలని, పనిచేయని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో డీఎస్పీ వై. మోగిలయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్, సీఐలు టీ. శ్రీను, రవి బాబు, టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు, ఆయా విభాగాల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి ఘన సన్మానం



నవ తెలంగాణ - గట్టు

గత వారం విడుదలైన గ్రూప్ - 3 పోస్టుల్లో మిట్ట దొడ్డి గ్రామానికి చెందిన తెలుగు రమేష్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్‌గా ఉద్యోగం సాధించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామ పంచా యతీలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకా రంతో రమేష్‌తో పాటు తన ఎదుగుదలకు కారకురాలైన ఆయన తల్లిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన వారిని చూపించైనా మీ పిల్లలకు చదువు మీద శ్రద్ధ పెరిగేలా చేయండి, నాలాంటి వారు చాలా మంది మన ఊరిలో తయారు కావాలని ఆకాంక్షించారు. నాకు గ్రూప్ 1 ఉద్యోగం సాధించాలని ఆశ కొద్దిలో మిస్ అయిందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగం సాధించినందుకు కూడా సంతో షంగా ఉందని, ఇష్టంతో చదివితేనే ఉద్యోగాలు సాధించుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులకు రక్షణ కల్పించాలి

- ఎంపీడీవో పద్మావతి



నవ తెలంగాణ- అలంపూర్

బాలల హక్కులకు రక్షణ కల్పించాలని ఎంపీడీవో పద్మావతి అన్నారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వ ర్యంలో అలంపూర్ ఎంపీ డీవో కార్యాల యంలో మండల స్థాయి బాలల పరి రక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం. పద్మావతి మాట్లాడుతూ పిల్లల కోసం రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేకమైన హక్కు లు కలిగి ఉన్నారని, బాలల హక్కులు, బాలల చట్టాల పై అవగాహన కల్పిం చారు. పిల్లలు హింసలకు, వేధింపులకు పాల్పడితే 1098,100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియ చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 24/7 గంటలు పనిచేస్తాయని, 1098కు చేసినట్లయితే వివరాలను గోప్యంగా ఉంచు తామని ఎంపీడీవో పద్మావతి తెలిపారు. అనంతరం గ్రామ స్థాయి బాలల పరి రక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జోగు రవి, మండల విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బాలమ్మ, మహిళా సమైక్య అధికారి ప్రవీణ, హెల్త్ డిపార్మెంట్ బాలేశ్వర శెట్టి, నాగ శేషన్న కానిస్టే బుల్ యుగంధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఓబులమ్మ, భరత్ నా యుడు, మహేశ్వర్ నాయుడు, హసీనా, జరినా, వీరేష్, కవిత, రాజశేఖర్, పుష్ప లత, నిర్మల దేవి, సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, అంజలి, ఉపాధ్యాయులు సుందర్ రాజు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత కోర్టు సముదాయ..
భవన నిర్మాణానికి రూ.81 కోట్లు మంజూరు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాలకు కొత్త సమికృత కోర్టు సముదాయ భవనం మంజూరు అయ్యింది.

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న కోర్టు సముదాయ భవన నిర్మాణనికి 81 కోట్ల నిధుల విడుదల అయినట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. కోర్టు భవన సముదాయ నిర్మాణానికి రూ.81 కోట్లు విడుదలైన సందర్భంగా ముఖ్యమంత్రి కీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలో సమికృత కోర్టు భవన నిర్మాణం కోసం రూ.81 కోట్ల నిధుల విడుదలకు ప్రభుత్వం మంగళవారం జీవో జారీ చేశారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదరా రాజా నర్సింహాకి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి గద్వాల ప్రజల తరుపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

జోగులాంబ ఆలయ అభివృద్ధికి..
సమగ్ర ప్రణాళిక రూపొందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్ ఆధ్యాత్మిక/యాత్రా అవసరాలు, స్థిరమైన పర్యాటకాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రధాన ప్రణాళికపై కలెక్టర్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధికి ఏర్పాటైన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పునరుద్ధరణ ప్రణాళికను ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలంపూర్ తెలంగాణలో ఏకైక శక్తిపీఠంగా ఉన్నందున, దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధితో పాటు పర్యాటక అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు,ఆలయ పరిసరాల అభివృద్ధి, సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రసాద్ పథకం భవనానికి నీటి సరఫర కోసం మున్సిపల్ కమిషనర్, ఇంట్రా ఈ.ఈ,పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు నది నుంచి నీటి శుద్ధి విషయంపై ఫీల్డ్ విజిట్ నిర్వహించి,15 రోజుల్లో వ్యయ అంచనాలను సమర్పించాలన్నారు. ప్రసాద్ పథకం భవనాన్ని టూరిజం శాఖ అధికారులు వెంటనే దేవదాయ శాఖకు అప్పగించాలని సూచించారు. దేవాల యానికి అనుసంధానించే రహదారుల అభివృద్ధికి గాంధీ జంక్షన్ నుంచి ఆలయం వరకు రహదారి వివరాలు సిద్ధం చేయాలని, మురుగునీటి కాలువ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ను, భక్తులకు త్రాగునీటి సదుపాయంతో పాటు క్లాక్ రూమ్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. హైదరాబాద్-కర్నూలు నుంచి ఆలంపూర్ మార్గాల్లో దిశానిర్దేశక బోర్డులు, నంది, శివ చత్రువుల్లో సూచికలు ఏర్పాటు చేయాలని, బస్టాప్, ఆటోస్టాండ్ అభివృద్ధి, సైన్‌బోర్డులు, గోడలపై పెయింటింగ్ పనుల కోసం ఫీల్డ్ విజిట్ నిర్వహించి 15 రోజుల్లో లైన్ అంచనాలను సమర్పించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పార్కింగ్ ప్రాంతంలో మొక్కలు నాటి గ్రీనరీని పెంచాలని, టాయి లెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత నిర్వహణ, పచ్చదనం పెంపొందించేందుకు



వృక్షార్చన, చెట్లను నాటడం, పర్యావరణ అనుకూల అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆలయ అభివృ ద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచే యాలని ఆదేశించారు. దేవాలయం వద్ద అభివృద్ధి పనులు చేపట్టేందుకు శాఖల వారీగా వారంరోజుల్లో ప్రతిపాదనలను అందజే యాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు,అసిస్టెంట్ స్థాపతి గణేష్, ఆర్కి టెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్, డీపీఓ నాగేంద్రం, అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్‌రావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బీ ఎస్.ఈ. వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఏడో హామీ ఏమైంది : సీఐటీయూ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడవ హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ్మా ప్రశ్నించారు. ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వైఎస్సార్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మార్చి 24న చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పిలు పు ఇచ్చారన్నారు. ప్రభుత్వం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా 23 అర్ధ రాత్రి నుంచి ఆశా వర్కర్లను అక్రమంగా అదుపులోకి తీసు కున్నారని, చివరికి ఆశా కార్యకర్తల కుటుంబ సభ్యు లను వదల కుండా ఇబ్బందులకు గురి చేశారని విమ ర్శించారు. చలో అసెంబ్లీ సందర్భంగా మహిళలు అని చూడ కుండా కర్కశంగా వ్యవహరిస్తూ పోలీ సులు అరెస్టు చేశారని అన్నారు. అరెస్టు చేసిన ఆశా లను సైతం కొన్ని చోట్ల పోలీసు స్టేషన్‌కు తరలించ కుండా వాహనాలలో నుంచి మధ్యలోనే ఆశాలని వదిలి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పోరా డుతున్న మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిం చడమే ఇంది రమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని, ప్రజ లు , కార్మికుల హక్కుల పరిరక్షణకు హామీగా ఉంటా మని చెప్పిన ప్రభుత్వం తన భూస్వామ్య విధా నాలను కొనసాగిస్తూ ఉద్యమాలను నిరంకుశంగా అణచి వేస్తున్నదని అన్నారు. నేటి నిరసన కార్యక్ర మాలు సైతం చేయకుండా పలు మండలాల్లో ఆశా వర్కర్లను అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నిం చారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అశాలకు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పద్మ ,సునీత , ఉపాధ్యక్షులు నాగ ప్రమీల, ఆశాలు పద్మ , కవిత, శ్రీదేవి , రేణుక ,నరసింగమ్మ, సునీత, శ్వేత , జయమ్మ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్ట్..

రాజోలి మండల కేంద్రంలో సీఐటీయూ



జోగులాంబ గద్వాలలో..

ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బాగంగా రాజోలి పోలీసులు మంగళవారం ముందస్తుగా ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేశారు. మహిళలను రాత్రి వరకు స్టేషన్‌లో ఉంచారు. గత రెండు రోజులు పోలీస్ స్టేషన్లోనే ఆశా కార్యకర్తలను ఉంచడం జరిగిదని, మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులకు నిరసనగా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పిలుపు నివ్వడం జరిగింది. మంగళవారం రాజోలి మండల కేంద్రానికి 11 గంటల చేరుకున్న ఆశా కార్యకర్తలను రాజోలి పోలీసులు అక్కడ ఉన్న ఆశా కార్యకర్తలను బలవంతంగా స్టేషన్‌కు తరలించారని అన్నారు. మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆశా కార్యకర్తలను బస్టాండు ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని జరగకుండా అడ్డుకున్నట్లు తెలిపారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆశాకార్యకర్తలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని ,ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిం చాలని , పనికి తగ్గ పారితోషకం ఇవ్వాలని, న్యాయ మైన డిమాండ్లు చేస్తున్న ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కృష్ణ, లక్ష్మన్న ఆశాకార్యకర్త యూనియన్ నాయకులు సుజాతమ్మ, అనితమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18వేలు చెల్లించాలి..

నవతెలంగాణ - గట్టు

ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అక్రమ నిర్బంధాలు చేయడం ఎంత వరకు సమంజసమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ్మా ప్రశ్నించారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని , 24న చలో హైదరాబాద్ సందర్భంగా ఎక్కడి వాళ్లను అక్కడ నిర్బంధించి అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం గట్టు బస్టాండులో ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గతంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత , ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పెన్షన్, రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన హామీ అమలు చేయాలని పలు దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. ఆ సందర్భంగా కమిషనర్ ,మంత్రి చర్చలు జరిపి త్వరలోనే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయిన పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సంద ర్భంగా ఇచ్చిన ఫిక్స్ వేతనం హామీని అమలు చేయాలని, చలో హైదరాబాద్ నిర్వహించిన సందర్భంగా పోలీసులు ఆశావర్కర్లను ఎక్కడికక్కడే అరెస్టులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం అమలు చేస్తామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్‌లో జరిగే ఉద్యమ పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సరస్వతి , సంగీత , సుజాత , సరోజ, పద్మ , జయమ్మ , నర్మద , రంగమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..



గట్టులో..

ముఖ్యమంత్రి గ్యారెంటీ ముందస్తు అరెస్టులేనా ?

- వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవ తెలంగాణ - అలంపూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడవ గ్యారెంటీ అంటే ముందస్తు అరెస్టు లేనా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ రాజు ప్రశ్ని ంచారు. మంగళవారం అలంపూర్ గాంధీ చౌక్‌లో అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18వేలు ఇస్తామని, భీమా సౌకర్యం కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పని భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి పరిష్కారం చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చారని, చలో హైదరాబాద్ విజయవంతం కాకుండా ప్రభుత్వం పోలీసుల చేత ఆశ కార్యకర్తలను అరెస్టు చేయించిందని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వం ఆరుగరంటీల అమలుతో పాటు ఏడవ గ్యారంటీగా రాష్ట్రంలో అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, అనిచివేతలు, నియంతృత్వ ధోరణి, ప్రజాస్వామ్య హక్కులను కాపాడతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడవ గ్యా రెంటీ అమలు కావడం లేదని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని, సమ స్యల పరిష్కారం కోసం కార్మికుల హక్కుల కోసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ముందస్తు అరెస్టులతో, అక్రమ కేసులతో ప్రజాస్వామ్యాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు. ఈ నెల 24న ఆశా కార్యకర్తల సమ స్యలు పరిష్కారం చేయాలని శాంతియుతంగా హైదరాబాద్ లోని ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నిస్తే పోలీ సులను భారీగా మోహరించి ఎక్కడికక్కడ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలను అరెస్టులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం చేశారని అన్నారు. పోలీసులు చేసిన లాటి చార్జీలో చాలామంది ఆశ కార్యకర్తలకు గాయాలయ్యాయని, స్పృహ తప్పి పడిపోయారని అన్నారు. ఆశా కార్యకర్తల రాష్ట్ర నాయకత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రయత్నం చేయాలని కోరారు. ఆశా కార్యకర్తల కోరికలు గొంతె మ్మ కోరికలు కాదని ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అడుగుతున్నారని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభు త్వం సమ్మె చేసే హక్కు లేకుండా కార్మికుల హక్కులను కాలరాసినందు వల్లే అధికారం కోల్పోయిందని, అదేగతి రాష్ట్ర ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఆశా కార్యకర్తలకు పనిభారం పెరుగుతున్న వేతనం మాత్రం పెరగడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా కార్యకర్తల ప్రతిని ధులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు యధా విధిగా కొనసాగిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భారతి, చిట్టెమ్మ, ప్రమీల, పద్మ, విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు జయన్, నరసింహ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పురాతన కట్టడాలను కాపాడాలని భారీ ర్యాలీ

జోగులాంబ గద్వాల : గద్వాలలోని పురాతన కట్టడాలను కాపాడాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం గద్వాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గద్వాల పట్టణంలోని అతి పురాతనమైన కట్టడాలలో కొత్త బావి ఒకటి అన్నారు. తెలంగాణలోని అనేక సంస్థలలో అతి బలమైన గద్వాల సంస్థానం నిర్మించిన మట్టి గోడ 50 అడుగుల ఎత్తు కలిగి కోటలో చెన్నకేశవ దేవాలయం అనేక కళాభవనాలు అపురూపమైన శిల్ప సంపదతో కూడుకున్న దేవాలయాలు కలిగిన సంస్థానం గద్వాల నాడు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎన్నో బావులు తవ్వించి ప్రజలకు అందించారు బావులు అంటే మామూలు బావులు కాదు బావులలోనే చేద తీరడానికి మండపాలు, స్నానం చేయడానికి గదులు, చుట్టూ రాతి కట్టడాలు, ఎటుచూసినా మెట్లు, అందమైన గోడలు బావులలోనే దేవాలయాలు ఇటువంటి బావులు దేశంలోనే తక్కువ అటువంటి బావులని నిర్మించిన గొప్ప సంస్థానం గద్వాల కలలని సాహిత్యాన్ని ముఖ్యంగా శిల్పకలని ప్రేమించి సాహిత్యకారులను ప్రేమించి, కవులను ప్రేమించి, ఆరాధించి సాహిత్యాన్ని ప్రజలకు అందించిన విద్వత్ గద్వాల లో ఎన్నో బావులు బుక్కమ్మ బావి, సుక్కమ్మ బావి, కొత్తబావి, వంటలపేట బావి, కందకం బావి ఇలా ఎన్నో బావుల్ని నేటికీ రక్షించుకుంటూ వస్తున్నాం ఈనాటికీ చెదిరిపోకుండగా ఉన్న కొత్తబావిని మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనంత ఫంక్షన్ హాల్ అనుకొని ఉన్న దానిని పూడ్చి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి పూనుకొని ప్రహరీ నిర్మించాడని, దీనికి వ్యతిరేకంగా గద్వాలలోని సీనియర్ సిటిజన్స్ గద్వాల పట్టణ ప్రజలు, వివిధ సంఘాల నాయ కులు గత నెల రోజులుగా కలెక్టర్లకు, మున్సిపల్ అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. అయినా భయం లేకుండా మరింత దూ కుడుగా మట్టిని పోసి పూడ్చా లని చేసిన ప్రయత్నాలను నిరసిస్తూ మంగళవారం గద్వాల పురాతన కట్టడాల పరిరక్షణ సమితి, సీనియర్ సిటిజన్ ఫోరం, అఖిలపక్ష కమిటీ, ప్రజాసంఘాలు, ప్రాచీన కట్టడాల పరిరక్షణ సమితివివిధ రాజకీయ పార్టీ ల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీ తీసి పాత బస్టాండ్లో సభ నిర్వహించారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొత్త బావిని పునరుద్ధరించకపోతే క్షమించే ప్రసక్తే లేదని, ఆక్రమించుకున్న వేణుగోపాల్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు వక్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కోటీశ్వరుడైన వేణుగోపాల్ ఏమి తక్కువైందని, తాయమ్మ గుడిని, కొత్తబావిని ఆక్రమించుకున్నాడని భావిని పునరుద్ధరి ంచాలని లేకపోతే భవిష్యత్‌లో జరిగే పోరాటాలు, ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. మునిసిపల్ అధికారులు స్థానిక కలెక్టర్ చొరవ తీసుకొని బావిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, పూడ్చిన మట్టిని తీసి యధా స్థితికి తీసుకురావాలని కోరారు. సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు అధ్యక్షత వహించగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు శంకర్, ప్రభాకర్, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ,కాం గ్రెస్ జిల్లా నాయకులు అడ్వకేట్ మధుసూదన్ బాబు , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా నాయ కులు నరసింహ, ఏపీసీఎల్సీ జిల్లా నాయకుడు జిల్లా దళిత సంఘాల నాయ కుడు మోహన్, అడ్వకే ట్ శ్యామ్ , షఫీఉల్ల , బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, బహుజన రాజ్యసమితి నాయకులు వినోద్ , వాల్మీకి, హుస్సేన్ సీపీఐ నాయకులు రంగన్న, రైతాంగ సమితి నాయకులు గోపాల్ , జక్కుల వెంకటయ్య, టీఆర్ఎస్ నాయ కులు, పీడీఎస్‌యూ రాజు ,శ్రీరాము , సాధిక్ , ప్రజాసంఘాల నాయకులు నాగన్న ,కళాకారులు, రిక్షా కార్మికులు, వివిధ సం ఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన సభను విజయవంతం చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి, 26.2025 | www.navatelangana.com

బాల్య వివాహాలను అరికట్టాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత

నవ తెలంగాణ- వనపర్తి

చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహాలు చేయడం వలన శారీరిక మానసిక సమస్యలు వస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ఉమ్మడి కుటుంబం వల్ల ఎన్నో లాభాలు మరియు సంతోషాలు ఉంటాయని కాబట్టి చిన్న చిన్న తగాదాల వలన భార్యా,భర్తలు అన్నతమ్ముళ్ళు విడిపోరాదని కోరారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అయినా చట్టాలను వివరించడంలో భాగంగా బాల్య వివాహాల చట్టం బాల కార్మికుల చట్టం మోటార్ వెహికల్ యాక్ట్ సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి రజని మాట్లాడుతూ ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు , విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, జూనియర్ సివిల్ జడ్జ్ వై జానకి గ్రామీణ అభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి..



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రతినిత్యం గ్రామాల్లో ప్రజల శ్రేయస్సు కోసం వెట్టిచాకిరి చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన గల అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఆశా వర్కర్స్ సీనియర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు నెలసరి వేతనం 18వేలు చెల్లించాలని.. గ్రామాల్లో ఆశా వర్కర్లు చేస్తున్న సర్వేలకు అదనపు వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఊరుకొండ మండల ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సూచన మేరకు మడ్డి ఇమాన్ గౌడ్ మంగళవారం మండల పరిధిలోని మరికర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకి వారిని గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు, మాజీ సర్పంచ్ కృష్ణవేణి రాములు, మారోజు నరేంద్రచారి కరెంటు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మారేడు నారాయణ, బీరం చంద్రారెడ్డి, వడ్డే వెంకటస్వామి, కావలి చిన్న కోటయ్య, నాగేంద్ర గౌడ్, బీరం కొండల్ రెడ్డి, మోతె వారి రాములు, పుట్ట రాములు, సాకలి రమేష్, కాకం సలేశ్వరం, గువ్వల పెద్ద మల్లయ్య, నక్క వెంకటయ్య, నక్క మశన్న,కాకం నరసింహ బింగి పర్వతాలు,నక్క లక్ష్మణ్, మహేష్, పుట్టబంగారయ్య, కాకం బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరణ

నవతెలంగాణ వనపర్తి రూరల్

జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ వేద పండితులచే రూపొందించిన విశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది పంచాంగాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు.అనంతరం వేద పండితులు ఎస్పీని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణఅర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ దాసు,గోవర్ధనచారి, గౌరవఅధ్యక్షులు లవ కుమారాచారి, హిమ వంతాచారి, నరసింహ చారి, బ్రహ్మచారి, భైరోజు చంద్రశేఖర్, విరాట్ ఆచారి, శ్రీహరి ఆచారి, విక్రమ్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరస్థుడికి ఏడాది జైలు శిక్ష.

- - కల్వకుర్తి సీఐ నాగార్జున.

నవతెలంగాణ - ఊరుకొండ

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. కొత్త నెంబర్లు, లోన్లు మంజూరు చేస్తామని వచ్చే యాప్ లు, వాట్సప్ మెసేజ్ ల విషయంలో జాగ్రత్తగా మెలగాలని కల్వకుర్తి సీఐ నాగార్జున, ఊరుకొండ ఎస్సై కృష్ణదేవలు అన్నారు. మంగళవారం ఊరుకొండ సమీపంలో గల సూర్యలత కాటన్ మిల్లులో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన సత్యేంద్ర రాయ్ గత 2023 సంవత్సరం నవంబర్ 9న నెవీ అనే యాప్ ద్వారా లక్ష 25వేల రూపాయలు పోగొట్టుకున్నాడని సీఐ, ఎస్సైలు తెలిపారు. ఈ విషయంలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఎండి. అమిర్ అన్సారి సైబర్ నేరానికి పాల్పడినట్లు సాక్షాదారాల ఆధారంగా పరిశీలించి సీఐ నేరస్తునికి శిక్ష పడేవిధంగా చేశారు. ఈ నేరంపై కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య నేరస్థుడు అమీర్ అన్సారి సైబర్ నేరస్తుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 2వేల జరిమానా విధించినట్లు సీఐ నాగార్జున, ఎస్సై కృష్ణదేవలు తెలిపారు. నేర విచారణలో ఏపీపిఓ మురళీమోహన్, కోర్టు కానిస్టేబుల్ కృష్ణ నాయక్ లు ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి: కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులుతో కలిసి వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పిహెచ్సి ల పరిధిలో ఏఎన్సి(ప్రెగ్నెన్సీ) రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెరగాలని సూచించారు. ఆశ వర్కర్లతో డేటా తెప్పించుకొని గ్రూపులు ఏర్పాటు చేసి ఏఎన్సీ(ప్రెగ్నెన్సీ) రిజిస్ట్రేషన్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లతో రెగ్యులర్గా రివ్యూ మీటింగ్ కండక్ట్ చేసి ఏఎన్సీ రిజిస్ట్రేషన్ లను పర్యవేక్షించాలన్నారు. వచ్చే నెల నుంచి పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు. శిశువుల్లో 100 శాత వ్యాధి నిరోధక (ఇమ్యునైజేషన్) టీకాలు వేయించాలన్నారు. స్యామ్, మామ్ పిల్లలను మెరుగైన పురోగతి కోసం ఎన్ ఆర్ సి కి రప్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 30 ఏళ్ల పైబడిన వారికి నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ(డయాబెటిక్ పరీక్షలు) కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంత మేర పూర్తయిందని కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఇప్పటివరకు 90 శాతం పూర్తి చేసినట్లు, ఇప్పటివరకు పరీక్షలు చేసిన వారిలో 2114 కొత్త డయాబెటిస్ కేసులు నిర్ధారణ అయినట్లు ఎన్సీడీ అధికారి బదులిచ్చారు. మార్చి 31 లోపు మిషన్ మధుమేహ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి, వ్యాధి నిర్ధారణ అయిన వారి డేటాను ఆన్లైన్లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఓ పి డి నమోదు సమయంలోనే అభా కార్డుల జనరేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వందరోజుల టీబీ సర్వే కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి కుటుంబ సంక్షేమ శాఖ తరపున అవార్డు దక్కించుకున్న నేపథ్యంలో.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇలాగే రానున్న రోజుల్లో వైద్యారోగ్య శాఖ తరపున అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ సమావేశంలో వైద్యశాఖ అధికారులు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర, జీజీహెచ్ సూపరిండెంట్ రంగారావు, మెడికల్ ఆఫీసర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించండి

- జిల్లా కలెక్టరుకు రాచాల వినతి

నవతెలంగాణ వనపర్తి



జిల్లాలో తాగు, సాగునీటి సమస్యలపై దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రైతుల నుంచి మాకు అనేక విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. సోమవారం ఏదుల మండల కేంద్రంలో పర్యటించామని ఆ సందర్భంగా విద్యార్థులు, ప్రజలు త్రాగునీటి సమస్యను తమ దృష్టికి తెచ్చారన్నారు. వారానికి ఒకసారి కూడా మంచినీరు రావడంలేదని, దీంతో చాలా అవస్థలు ఎదుర్కొంటున్నామని వారు చెప్పారన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసినా... అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళిక లేని కారణంగా తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. పక్కనే ఏదుల రిజర్వాయర్ ఉన్నప్పటికీ తాగునీటికి అవస్థలు పడటం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుందన్నారు. జిల్లాలోని రైతులు అధికంగా వరిని సాగుచేస్తున్నారని, పంట చివరి దశలో నీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కావున కలెక్టర్ గారు వెంటనే అధికారులతో సమీక్ష జరిపి తాగు మరియు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. స్పందించిన కలెక్టర్ సంబధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, రాఘవేందర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పంటలను కాపాడాలి : సీపీఐ

నవ తెలంగాణ- వనపర్తి

వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు ఇచ్చి రైతుల రబీ పంటలు రక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బోర్ల కింద రైతులు రబీలో వరి సాగు చేశారన్నారు. కొందరు ప్రాజెక్టుల కాలువలపై మోటార్లు వేసుకొని వరి సాగు చేశారన్నారు. ప్రస్తుతం కొన్ని వరిచేలు కోతకు రాగా మరికొన్ని వరిచేలు కొనవడ్లు పట్టాయని, మరికొన్ని పాలు పోసే దశలో ఉన్నాయన్నారు. 25 రోజులు సక్రమంగా కరెంటు సరఫరా చేస్తే రైతుల పంటలు చేతికి వస్తాయన్నారు.జిల్లాలో పలుచోట్ల లో వోల్టేజ్ కారణంగా బోర్ల నీరు పంటలకు అందటం లేదన్నారు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం లో నీరు పారక పంటను పశువులకు వదిలేసారన్నారు. నాచహళ్లి సబ్ స్టేషన్ పరిధి మూడు గ్రామాలలో లో వోల్టేజ్ కారణంగా పంటలకు నిరంతరం లేదని మంగళవారం రైతులుసబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారన్నారు. జిల్లాలో పలుచోట్ల లోవోల్టేజ్ సమస్య వల్ల పంటలకు మీరు అందటం లేదని చెబుతున్నారన్నారు. వనపర్తి లో సిపిఐ శతజయంతి ఉత్సవాలు మార్చి 23న మిగితాయని జిల్లా కార్యదర్శి కె విజయరాములు అన్నారు. పార్టీ నేతలు కార్యకర్తలు కృషికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించారన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్, మోష, గోపాలకృష్ణ, ఎర్రకురుమన్న, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ 2 ర్యాంకులు

- సాధించిన కేకే రెడ్డి విద్యార్థులు

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించి రెండు సీట్లను పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, అకాడమిక్ ఆర్గనైజర్ రఘురాం రెడ్డిలు మంగళవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పి. మోహనచంద్ర, (హాల్ టికెట్ నెంబర్ 3603214) ఎం దుష్యంత్ కుమార్ హాల్ టికెట్ నెంబర్3603233) విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యా పకులు, మండల ప్రజలు, విద్యాభి మానులు విద్యార్థులను అభినందించారు.

సంత తైబజార్ వేలంపాట

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేట గ్రామ సంత తైబజార్ వేలం పాట రేపు గురువారం నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసంత తై బజార్ వేలంను ప్రత్యేక అధికారి ఎంపీడీవో లక్ష్మీ దేవి అధ్యక్షతన ఎంపీఓ రాములు నాయక్ సమక్షంలో సంత తై బజార్ వేలం ను సంవత్సరానికి గాను నిర్వహించడం జరుగుతుంది. ఈ సంత తైబజార్ వేలంలో పాల్గొనేవారు ముందస్తుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో 10 వేలు చెల్లించి నియమ నిబంధనలను అనుసరించి వేలంలో పాల్గొనాలని వారు తెలిపారు.

యూకో బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని మాదారం యూకో బ్యాంక్ సేవలను వినియోగదారులు, ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూకో బ్యాంక్ జీఎం సత్య రాజన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాదారం యూకో బ్యాంకులో యూకో బ్యాంక్ మరియు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ ఎస్ హెచ్ జి, ఎమ్ఎస్ఎమ్ఈ కార్నివాల్ క్యాంప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూకో బ్యాంక్ జీఎం శ్రీ సత్య రాజన్ పాండా, డీజీఎం, జెడ్ఎం శ్రీకాంత్ విజయం, నాగరాజు మరియు యూకో బ్యాంక్ మేనేజర్ హరిచంద్ర ప్రసాద్ మరియు ఏపీఎం సంతోష్ లు ముఖ్యఅతిథితులుగా హాజరయ్యారు. అనంతరం మూడు మహిళా సంఘాలకు 30 లక్షలు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, మహిళా సమాఖ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కల్వకుర్తి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులు పం పిణీ చేయనున్నట్లు వెల్దండ ఉప తాహ సిల్దార్‌కిరణ్ కుమార్ మంగళవారం తెలిపారు.మధ్యాహ్నం 3 గంటలకు అర్హులైన ప్రతి ఒక్కరికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులుందజేయనున్నట్లు ఆయన తెలిపారు.